జ్ఞాన యోగం

# భక్తి వైరాగ్య కథలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంథాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓమ్

శ్రీ మలయాళసద్గురుపరబ్రహ్మణే నమః

# భక్తివైరాగ్య కథలు


సంకలనకర్త

శ్రీ చిన్మయ రామదాసు

# విషయసూచిక


| | | |
|---|---|---|
| | దైవప్రార్థన | 1 |
| | శ్రీ రామానుజాచార్య సంక్షిప్త జీవితచరిత్ర : | |
| 1. | జననము, బాల్యము, విద్యాభ్యాసము, వివాహము | 2 |
| 2. | సతీత్యాగం - సన్న్యాసగ్రహణం | 3 |
| 3. | తిరుమంత్ర దీక్షాస్వీకారము, మంత్రమును వెల్లడిజేయుట | 4 |
| 4. | శేషాచార్యుడు - తిరుక్కచ్చి | 5 |
| 5. | రామానుజునకు విషాన్నము పెట్టుట | 6 |
| 6. | ధనుర్దాసు - పొణ్ణాచ్చి | 7 |
| 7. | రామానుజుడు - ధనుర్దాసు | 8 |
| 8. | రామానుజులు - తిల్య | 10 |
| 9. | రామానుజుని దేశపర్యటన | 11 |
| 10. | వరదాచార్యుడు : పరిత్తిక్కొల్లైనాచ్చియార్ | 12 |
| 11. | కాంచీపురరాజగు కులోత్తుంగుని దుష్టవర్తనము | 15 |
| 12. | రామానుజుని అజ్ఞాతవాసము | 15 |
| 13. | కులోత్తుంగుని మరణము | 16 |
| 14. | శ్రీ రామానుజదర్శనము | 17 |
| 15. | శ్రీ రామానుజధర్మములు | 18 |
| 16. | శిష్యులలోని జాతిభేదమును నివారణ జేయుట | 19 |
| | రఘునాథదాసు చరిత్ర : | |
| 1. | జననము, బాల్యము, వివాహము, గృహత్యాగము | 20 |
| 2. | భార్య లేఖ | 23 |

| | |
|---|---|
| 3. జగన్నాథుడు రఘునాథుని ఋణములో అత్తవారింటికి చేర్చుట | 23 |
| 4. అత్తగారు రఘునాథునకు విషము పెట్టుట | 27 |
| 5. విషభక్షణచేసి మరణించిన రఘునాథుని భగవంతుడు బ్రతికించుట | 31 |
| 6. రఘునాథుడు జగన్నాథమునకు ప్రయాణమగుట | 33 |
| 7. మంత్రికుమారుడు రఘునాథుని చంపుటకు వచ్చుట, భగవంతుడు రఘునాథుని రక్షించుట | 35 |
| కుమారుని రక్షించుకొనిన శ్రీ కృష్ణభక్తురాలు | 37 |
| భర్తను బ్రతికించుకొనిన శ్రీ కృష్ణభక్తురాలు, గాయత్రి | 38 |
| దేవుని సంకల్పమును నెరవేరనీయక వర్తించెదనని ప్రయత్నించియు, అపజయ మొందినవాని కథ | 40 |
| దేవుని మోసగించబోయి మోసపోయిన విద్యార్థి కథ | 41 |
| దేవుని నమ్మిన విద్యార్థి | 43 |
| కుమారుడు తల్లిని శిక్షించుట | 44 |
| మానవులలో. ( వామనపురాణము ) | 45 |
| ఉపాధ్యాయుడు— బాలురు, బాలిక | 51 |

శ్రీ మలయాళ సద్గురుపరబ్రహ్మణే నమః

శ్రీ గణేశాయ నమః శ్రీ శారదామాత్రే నమః

# భక్తివైరాగ్య కథలు

## దైవప్రార్థన

శ్లో. యచ్చక్ర శంఖం గద ఖడ్గశార్ఙ్గం
పీతాంబరం కౌస్తుభవత్సలాంచితం
శ్రియాసమేతోజ్జ్వలశోభితాంగం
విష్ణుం సదాఽహం శరణం ప్రపద్యే ॥

గోవింద మాధవ గోపాల శ్రీకృష్ణ
వనమాలి శ్రీహరి వనజనాభ
నిన్ను నమ్మినాడ నన్ను బ్రోవుమయ్యా
నిఖిలలోకరక్ష నీరజాక్ష ॥

# శ్రీరామానుజాచార్య సంక్షిప్త జీవితచరిత్ర

## 1. జననము, బాల్యము, విద్యాభ్యాసము, వివాహము

క్రీస్తుశకము 1017–వ సంవత్సరమున మద్రాసు సమీపమున గల పెరుంబుదూరు నగరమున కేశవయ్య, కాంతిమతి యను దంపతులకు శ్రీ రామానుజుడు జనన మొందెను.

ఎనిమిదేండ్ల ప్రాయమున ఉపనయనము జరిగినది. ఇంటిదగ్గరనే పదునారు సంవత్సరముల వయస్సు వచ్చువరకు అధ్యయనము చేసిరి. తరువాత వివాహము జరిగినది.

కాంచీపురమునకు వెళ్లి అద్వైతాచార్యులగు యాదవ ప్రకాశుల వద్ద విద్యాభ్యాసముచేయుచు మధ్య మధ్య గురువు గారి వాక్యములకు స్వంతముగా అర్థము చెప్పుచుండెను. అందువలన గురువునకు అసూయ జనించినది. తనకంటె శిష్యుడు గొప్పవాడు కావచ్చు ననుకొని రామానుజునిపై క్రోధము చూపుచుండెను.

ఆదేశ రాచకన్యకు బ్రహ్మరాక్షసుడు పట్టగా రామానుజులు ఆమె శిరమును తనపాదముతో తాకి బ్రహ్మరాక్షసుని పోగొట్టెను. దానితో గురువునకు ఈర్ష్య అధికమయ్యెను.

యాదవప్రకాశుడు రామానుజుని చంప దలచి తీర్థ యాత్ర చేయుదము రమ్మని పిలిపించి బయలుదేరి చాలా

దూరము వెళ్ళిన తరువాత గురువుగారి శిష్యులలో నొకడు "గురువుగారు నిన్ను ప్రయాగ నదిలో పడవేసి చంపదలచినా" రని రామానుజునితో చెప్పగా, వెనుకకు తిరిగి వచ్చుచు రాత్రి చీకటిలో దారి తెలియక బాధపడుచుండగా భగవంతుడు మానవాకారముతో వచ్చి కాంచీపురము వరకు పంపి మాయమయ్యెను.

రామానుజుడు శ్రీరంగమునకు వైష్ణవాచార్యుడగు యమునాచార్యుని చూడదలచి వెళ్ళగా అప్పుడు ఆయన అవసానదశలో నుండి మూడు చేతివ్రేళ్ళను ముడుచుకొనెను. అట్లు వ్రేళ్లు ముడుచుకొనుటకు కారణమేమి యని అచట నున్నవారి నడుగగా మూడు కోర్కెలు గలవని చెప్పెను. రామానుజుడు ఆ మహాత్మునకు గల కోర్కె లెవ్వి యనగా ఒకటి, బ్రహ్మసూత్రములకు విశిష్టాద్వైతపరముగా అర్థము వ్రాయవలెను. రెండవది, ఆళ్వారుల సిద్ధాంతము ననుసరించవలెను. మూడవది, దేశమంతట విశిష్టాద్వైతమత సిద్ధాంతమును వ్యాప్తిచేయవలెను—అను నీ కోర్కెలు గలవని చెప్పగా రామానుజులు ఆ మూడు కోర్కెలను 'నేను నెరవేర్చెద'నని చెప్పెను. వెంటనే యమునాచార్యుల మూడు వ్రేళ్లును తెరవబడెను.

రామానుజులు మధురాంతమునకు వెళ్లి మహాపూర్ణస్వామివద్దనుండి బ్రహ్మసూత్రాదులను అధ్యయనము చేసెను.

## 2. సతీత్యాగం - సన్న్యాసగ్రహణం

రామానుజుని భార్య తంబికాంబ భర్తమాటలయందు విశ్వాసములేనిదై ఇంటికి వచ్చిన అతిథి అభ్యాగతులను ఆద

రించక దూషణకూడ చేయుచుండుటవలన రామానుజులకు చాలాకష్టము కలిగెను. అందువలన ఒకనాడు భార్య పుట్టింటికి వెళ్లగానే ఇంటికి నిప్పంటించి దహింపజేసి, వెళ్లి సన్న్యాసాశ్రమమును స్వీకరించెను. అప్పటికి రామానుజుని వయస్సు షుమారు ముప్పదిరెండు సంవత్సరములు.

గురువగు యాదవప్రకాశుడు రామానుజునకు శిష్యుడయ్యెను.

## 3. తిరుమంత్ర దీక్షస్వీకారము, మంత్రమును వెల్లడి జేయుట

రామానుజాచార్యుడు యమునాచార్యుని శిష్యుడగు గోష్ఠిపూర్ణుని ఆశ్రయించి తిరుమంత్రోపదేశము చేయుమని కోరగా రేపు రమ్ము, మాపు రమ్మని ఇరువది పర్యాయములు త్రిప్పి ఇతరుల కెవ్వరికిన్ని చెప్పనని చెప్పిన మాత్రమే మంత్రోపదేశము చేసెదనని చెప్పి "ఇతరులకు నే నిచ్చిన మంత్రమును చెప్పినచో నరకము నొందెద" వని భయపెట్టి చివరకు ఇరువది యొకటవ పర్యాయము వచ్చినపుడు గురువుగారు తిరుమంత్రదీక్ష నిచ్చెను. దానితో శ్రీరామానుజుడు తన జన్మతరించినదని ఉప్పొంగుచు వెళ్లి ఈ మంత్రమును అందరకును చెప్పినచో అందరు ధన్యులయ్యెదరుగదా యని నిశ్చయించుకొని ఒక గోపురముపై కెక్కి నిలబడి బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు, మాలలు, వేశ్యలు యను వివక్షత లేకుండ అందరకును గురువు చెప్పిన తిరుమంత్రమును చెప్పెను. అందువలన అందరును చాలా సంతోషించిరి. ఈవిషయము గురువునకు తెలిసినందున వచ్చి "శిష్యా, నీవు నరకమొందెదవు"

అని చెప్పెను. శ్రీరామానుజుడు గురువుతో "ఇంతమంది జనులు మంత్రజపమువలన తరించునపుడు నే నొక్కడను నరకము నొందినను యిష్టమే" నని ధైర్యముతో చెప్పెను. గురువందులకు ఆశ్చర్యమొందెను.

రామానుజులు అన్నివర్ణములవారికిని తిరుమంత్రము నిచ్చుచు వైష్ణవమతమును పాడుజేయుచున్నాడని వైష్ణవులకు పెద్దయగు భృంగాచార్యుడు, శేషాచార్యులును ఆలోచనలుచేసి క్రోధమును పెంచుకొని శ్రీ రామానుజాచార్యులకు విషముపెట్టి చంపవలెనని నిశ్చయించుకొనిరి.

## 4. శేషాచార్యుడు - తిరుక్కొచ్చి

శేషా : సతీ! రేపు రామానుజుడు మనబజారునకు భిక్షకై వచ్చినపుడు ఆయనకు విషాన్నమును పెట్టవలెను.

తిరు : రామానుజాచార్యులు అవతారపురుషుడు, మహానుభావుడు. చుట్టుప్రక్కల ఆడువార మందరము ఆ మహాత్ముని ప్రభావమును చెప్పుకొనుచుందుము. ఆయనకు విషము పెట్టుట మహాపాపము.

శేషా : రామానుజుడు మహాపాపి, గురుద్రోహి. వైష్ణవద్రోహి. అతనిని చంపించడము పుణ్యమేగాని పాపము కాదు.

తిరు : నేను విషాన్నమును పెట్టలేను.

శేషా : తప్పక పెట్టవలెను. భర్తమాట దాటరాదు. రేపు రామానుజునకు విషాన్నము పెట్టెదవా లేదా చెప్పు. పెట్టుటకు ఇష్టము లేదంటివేని దెబ్బలు కొట్టెదను. లేక వెళ్లగొట్టెదను. పెట్టెదనని చెప్పుము.

తిరు: (దుఃఖమును ఆపుకొనలేక రామానుజుని స్మరించుచు, భగవానుని ధ్యానించుచు భర్తకు ఎదురు చెప్పినచో బాధలు వచ్చునని తలంచి) విషాన్నమును పెట్టెదను.

ఆరాత్రి తిరుక్కొచ్చికి నిద్రపట్టలేదు. సర్వేశ్వరుని కాపాడుమని వేడుకొనుచు, రామానుజునకు ప్రమాదము గలుగనీయక కాపాడుమని ప్రార్థించుచు, 'నా పాపిష్టి చేతులు రామానుజునకు విషముపెట్టి చంపునేమో' యని చింతించుచు, ఆ మహాత్మునకు విషాన్నము పెట్టుటకంటె చచ్చుటయే మేలు యని తలంచుచు, భర్తను మృత్యుదేవతగా చూచుచు కాలము గడిపెను.

తెల్లవారిన తరువాత భర్త యాజ్ఞప్రకారము వంట తయారుచేసెను. భర్త విషమును సంపాదించి వచ్చి అన్నములో తానే కలిపెను.

## 5. రామానుజునకు విషాన్నము పెట్టుట

రామానుజుడు ఆ వీధికి భిక్షకొరకు రాగా శేషాచార్యులు తన ఇంటివైపునకు రావలసినదని పిలిచెను. అపుడు రామానుజుడు రాగా తిరుక్కొచ్చి భిక్ష తీసికొని వచ్చుచు 'ఈ భిక్ష రామానుజునకు కీడు గలిగించకుండునట్లు చేయు' మని భగవంతుని ప్రార్థించుచు, రామానుజుని జోలిలో ఆహారపదార్థములను వేసి, రామానుజుని పాదములపైబడి నమస్కరించుచు 'తినవద్దు తినవద్దు' యని పాదములపై వ్రాసి లేచి ఇంటిలోనికి వెళ్ళిపోయెను. రామానుజుడు ఆమె వ్రాత గ్రహించినాడు. శేషాచార్యుడు

చూచుచున్నను గ్రహించలేదు. తనకోరిక నెరవేరిన దనుకొనెను.

రామానుజుడు కావేరీనదీతీరమునకు వెళ్లి ఆ యన్నమును అచట పారవేసెను. దానిని ఆకలితో నున్న ఒక కుక్క తిని మరణించెను. దానిని చూచి రామానుజులు చాల బాధపడెను. రామానుజునకు ఎవరో విషాన్నమును పెట్టిరని జనులందరు చెప్పుకొనిరి. రామానుజుడు విషాన్నమును తినలేదే యని శేషాచార్యుడు బాధపడెను. భార్యయగు తిరుకొచ్చి భగవంతుడు గండము తప్పించినాడని మహాసంతోషము నొందెను.

## 6. ధనుర్దాసు – పొణ్ణాచ్చి

శ్రీరంగపట్టణమునకు సమీపములో ధనుర్దాసుడను ఒక అందమైన యువకుడు గలడు. అతడు మిక్కిలి అందమైన వారాంగన కన్యను ప్రేమించెను. ఆమె పేరు పొణ్ణాచ్చి. ఆమెను మిక్కిలి మోహముతో రాత్రింబవళ్ళను విడువక యుండెను.

శ్రీరంగనాథుని ఉత్సవములు జరుగుచున్న చైత్రమాసములో అనేకమంది యాత్రికులు వచ్చిరి. ఆ ఉత్సవానికి పొణ్ణాచ్చి, ధనుర్దాసును వెళ్ళిరి. వీరిరువురున్ను కావేరీనదిలో స్నానముచేసి దేవాలయము వైపునకు నడచి వచ్చుచుండు నపుడు మండుటెండ కిరణములకు అందమైన, మృదువైన పొణ్ణాచ్చి ముఖము కందిపోవునేమో యని తలచి ధనుర్దాసు ఆమె ముఖముపై ఎండ పడనీయక వస్త్రమును అడ్డముపెట్టి వెనుకకు అడుగులు వేయుచుండెను. దీనిని యాత్రికులు

చూచుచు, 'అతనికి ఎంత పిచ్చివ్యామోహము గలదు. ఇంత వ్యామోహము తగునా!' యని అనుకొనుచుండిరి, నవ్వుచుండిరి.

శ్రీరామానుజాచార్యులు స్నానముచేసి ఆదారినే శిష్యులతో వచ్చుచు ధనుర్దాసుని, హేమాంబను చూచి ఒకరిపై ఒకరికి గల ఈ ప్రేమను భగవంతునిపై నుంచినచో వీరు ధన్యులయ్యెదరుగదా యని తలంచి వారిని భగవద్భక్తులనుగా మార్చదలచినాడు.

## 7. రామానుజుడు – ధనుర్దాసు

రామా : నాయనా, నీ దేవూరు ?

ధను : నాది ఉరయూరు.

రామా : నీవేమీ అనుకోనంటే ఒకమాట చెప్పాలని వుంది.

ధను : చెప్పండి, వింటాను.

రామా : నీ ప్రియురాలిమీద ఎంతప్రేమ ఉన్నప్పటికి నీవలె యిట్లు ప్రవర్తించువారు వున్నారా ?

ధను : ఏమి చేయుమందురు ? ఆమె నేత్రాలు చాల అందముగ, కోమలముగ పద్మముల కంటె సున్నితముగ నుండును, కాన అవి ఎట్లు ఈ మండుటెండను సహించ గలుగును ? అందువలన ఆమె ముఖముపై పలుచని వస్త్రమును కప్పి వెనుకకు నడచుచు, ఆమెను ముందుకు నడిపించుచున్నాను. "కామాతురాణాం న భయం న లజ్జా." కాముకులకు భయము, సిగ్గు నుండవు గదా !

రామా : (నవ్వుచు) కుమారా! నేను ఆ కళ్లకంటె అందమైన నేత్రములను చూపెదను, నాతో వచ్చెదవా ?

ధను : అంతకంటె మహాభాగ్యమేమున్నది, వచ్చెదను.

రామా : ఆ శ్రీరంగనాథుని నేత్రములను చూడుము.

ధను : చూచుచున్నాను. బాగుగా చూచుచున్నాను.

రామా : నీ ప్రియురాలి నేత్రములకంటె అందముగా లేవా?

ధను : శ్రీరంగనాథుని నేత్రములు ప్రియురాలి నేత్రములకంటె ఎంతో అందముగా నున్నవి. ఈ యందమెక్కడ? ఆ యందమెక్కడ?

రామా : (నవ్వుచు) ఎవరి నేత్రములు అందముగా వున్నవి?

ధను : ఏమని చెప్పుమనెదరు? తండ్రీ, మీ దయవలన ఈనాటికి నేను తరించగలిగితిని. నాకిక ఆ ప్రియురాలి నేత్రములు వద్దు. ఆ పొణ్ణాచ్చి వద్దు. నన్ను అనుగ్రహించండి. నేను ఈ శ్రీరంగదేవుని దగ్గరనే ఉండెదను. (పాదాలపై వ్రాలెను.)

రామానుజాచార్యులు ఆశీర్వదించి లేవదీసెను. అతనిని తన శిష్యకోటిలో జేర్చుకొనెను.

ఈ దృశ్యమును పొణ్ణాచ్చి చూచి మనస్సును మార్పు జేసికొని శ్రీ రామానుజుని పాదములపైబడి తన్నుగూడ శిష్యురాలనుగా జేర్చుకొనుమని వేడగా అందుకు రామానుజులు ఆమెనుకూడ శిష్యకోటిలో జేర్చుకొనెను.

## 8. రామానుజులు - తిల్య

కుముద యను వారాంగనకుమార్తె యగు తిల్య ధనుర్దాసు, పౌణ్ణాచ్చియు తామసిక భావములను త్యజించి సాత్త్వికభావము నవలంబించి శ్రీ రామానుజాచార్యుల విశిష్టాద్వైతమతములో జేరుట తెలిసికొని తాను కూడ రామానుజుని దగ్గరకు రామానుజుని శిష్యుని వెంటబెట్టుకొని వచ్చి పాదములపై వ్రాలి నమస్కారము చేసినది. ఆమెను రామానుజులు వీక్షించెను. తిల్యాది చిదంబరము.

రామా : ఏమమ్మా, చాలాదూరమునుండి వచ్చినావు?

తిల్య : మిమ్ములను దర్శించుకొనుటకు వచ్చినాను.

రామా : శ్రీరంగములో మరేమైన పనిగలదా ?

తిల్య : లేదు. మీదర్శనము చేసికొనుటకే వచ్చినాను.

రామా : శ్రీరంగనాథుని దర్శించావా ?

తిల్య : దర్శించాను. నాకు మీరు ఉపదేశ మివ్వాలి.

రామా : (నవ్వుచు) నీకు ఉపదేశమా ! చిన్నబిడ్డవు. సన్న్యాసిని వయ్యెదవా ? చిదంబరములో గోవిందరాజస్వామి దేవాలయమున్నదిగదా! ఆ దేవుని పూజచేయుచు నుండుము.

తిల్య : ఇదివరకే అట్లు చేసినాను. ప్రతిదినము ఆ దేవుని సన్నిధిలో నృత్యము చేయుచుందును.

రామా : ( ఆశ్చర్యముతో ) నృత్యమా !

తిల్య : నేను వారాంగనను, అందువలన దేవుని యెదుట నృత్యము చేయుట మా వృత్తి.

రామా : వృత్తిగానే నృత్యము చేయుచున్నావా ? భక్తితో నర్తనము చేయుచున్నావా ?

తిల్లై: వృత్తిగానే గాక భక్తితో నృత్యము చేయుచున్నాను. నేను యిప్పుడు వారకాంతనుగాను. కుల వృత్తిని వదలి ఆ దేవుని సన్నిధిలో నర్తనము చేయుచు సంతృప్తి జెందుచున్నాను.

రామా: (ఆనందము నొంది) చాల మంచిపని చేయుచున్నావు తల్లీ. చిన్నతనములోనే భక్తివైరాగ్యములు కలుగుట కష్టమైనప్పటికి అవి నీ యదృష్టమువలన కలిగినవి. ఇక నీకు నేను చేయవలసిన ఉపదేశమేమియు లేదు. నీ విప్పటికే పరిపక్వస్థితి నొందియున్నావు. నీవు ఆలాగునే చేయుచు నుండుము. దేవుడు కరుణ గలిగియుండును.

తిల్లై: మీరు ఒకసారి చిదంబరము వచ్చిన బాగుండును.

రామా: (చిరునవ్వు నవ్వుచు) గోవిందరాజస్వామి పిలిచినచో వచ్చెదనులే. అమ్మా! నీవు ఎంతో పుణ్యవతివి. చిన్నతనములోనే నీకు దేవునిపై భక్తి కుదిరినది. గొప్ప గొప్ప ప్రజ్ఞావంతులకు కూడ నీకున్న భక్తి అలవడలేదు. చిదంబరమునకు నీవు వెళ్ళిన తరువాత వైష్ణవులకు సేవ చేయుచు నుండుము. వైష్ణవమత వ్యాప్తికి తోడ్పడుచు నుండుము.

## 9. రామానుజుని దేశపర్యటన

శ్రీ రామానుజులు విశిష్టాద్వైతమతమును వ్యాప్తిలోనికి తీసికొని రావలెనని నిశ్చయించుకొని కుంభకోణము, కేరళ దేశము, ద్వారక, మధుర, సాలగ్రామము, సాకేతనగరము, బదరీనారాయణ క్షేత్రము, నైమిశారణ్యము, కాశ్మీరము,

కాశీ, శ్రీకూర్మము, సింహాచలమును చూచుచు, బోధించుచు విశిష్టాద్వైతమత సిద్ధాంతములను ఇతర మతస్థులకును బోధించుచు వారిని కూడ వైష్ణవులనుగా మార్చెను. మఠములను, దేవాలయములను నిర్మింప జేసెను.

ఆకాశరాజు కుమారునితో తొండమానుడు యుద్ధము చేయుటకు శ్రీ వేంకటేశ్వరుడు తన శంఖ చక్రములను తొండమాను చక్రవర్తికి ఇచ్చెను గాన శ్రీ వేంకటేశ్వర స్వామిని కొందరు దేవి యనియును, కొందరు కుమారస్వామి యనియును, కొందరు శివుడనియును భావించుచున్నారు. శైవులే పూజారులుగా నుండి అభిషేకాదులు చేయుచుండిరి. అప్పుడు వైష్ణవులు శ్రీ రామానుజాచార్యులను రప్పించి దేవుడు విష్ణువేగాని శివాది అన్యదేవతారూపుడు గాదని ప్రమాణములతో శైవాది మతస్థులతో వాదింప జేయించిరి. శంఖ చక్రములను ధరింప జేయించిరి. అప్పటినుండి తిరుపతి దేవుడు విష్ణావతారమే యని ప్రజలు నిశ్చయించుకొని శ్రీ రామానుజాచార్యులు నిర్ణయించిన పూజాది ఉత్సవములను జరుపుకొనుచున్నారు. శైవులలో ననేకులు వైష్ణవులైరి. శ్రీ రామానుజులు ఆదిశేషావతారమని వైష్ణవులు చెప్పు చుందురు.

## 10. వరదార్యుడు : పరిత్తికొల్లైనాచ్చియార్

శ్రీ రామానుజాచార్యులు శిష్యులను వెంట నిడుకొని శ్రీరంగమునకు సమీపమున గల అష్టసహస్రము అను గ్రామమునకు వెళ్లదలచినవాడై ముందుగా శిష్యులను తనశిష్యుడగు యజ్ఞేశుని ఇంటికి పంపెను. ఆయన శిష్యులకు

భోజనము పెట్టలేదు. రామానుజులు వచ్చి చూడగా వారు చిక్కియుండిరి. యజ్ఞేశుడు ధనవంతుడయి యుండియు భోజనము పెట్టకుండుటచే రామానుజునకు చాలా కష్టము గలిగెను. తరువాత తనశిష్యుడును, దరిద్రుడును నగు వరదార్యుని ఇంటివైపునకు వెళ్లుచుండిరి. వరదార్యుడు యాచనకు వెళ్లియుండెను. భార్యయగు పరిత్తికొళ్లినాచ్చియార్ శిష్యులతో శ్రీ రామానుజాచార్యులు వచ్చుచుండుట చూచి బెజ్జములతో గూడిన వెదురుతడిక తలుపును వేసికొని, రెండు చేతులను తలుపుయొక్క బెజ్జములో దూర్చి బైటకు చాచి నమస్కరించుచుండుట వలన రామానుజులు ఆమె వస్త్రహీనురాలని గ్రహించి దగ్గరకు వెళ్లి "అమ్మా, ఈ వస్త్రము తీసికొను" మని యిచ్చెను. ఆమె ఆ వస్త్రమును తీసికొని చిరిగిన తనవస్త్రముపై చుట్టుకొని బైటకు వచ్చి రామానుజుల పాదములపై వ్రాలి నమస్కరించి వారి కొరక చిరిగిన చాపవేసి కూర్చుండ జేసెను. 'మరల వచ్చెద' నని చెప్పి ఆమె ఒక వ్యాపారి (వర్తకుని) ఇంటికి వెళ్ళి "ఓ వ్యాపారీ! నీవు నాపై మోహముగలవాడవై ఇదివరకు నాతో 'ఆ పేదబ్రాహ్మణుని వదలి నా వద్దనే యుండుమనియు, లేదా నా కామవాంఛ తీర్చుచుండుము వేయి రూపాయల నిచ్చెద' నని యును చెప్పియుంటివిగదా! అపుడు నేను పతివ్రతా ధర్మమును వీడరాదనుకొని నీ మాటలకు నేను లోబడలేదు. ఇప్పుడు మా యింటికి మహాత్ముడగు శ్రీ రామానుజాచార్యులవారు శిష్యులతో వచ్చిరి. వారికి వంట చేసి భోజనము పెట్టవలెను. కనుక నాకు బియ్యము, పప్పు, ఉప్పు మున్నగు సామగ్రి ఇచ్చిన యెడల తీసికొని వెళ్లి

వంట చేసి వారికి భోజనము పెట్టి పంపించి తిరిగి నీదగ్గరకు వచ్చెదను. కామవాంఛ తీర్చుకొనవచ్చును" అని చెప్పగానే ఆ వర్తకుడు పరిత్తిక్కొచ్చినాచ్చియార్‌కు సామగ్రి నివ్వగా తీసికొనివెళ్లి ఒక స్నేహితురాలి ఇంటిలో వంటచేసి ఇంటికి తీసికొని వచ్చి శ్రీరామానుజాచార్యులకును, వెంట వచ్చిన శిష్యులకును, యాచన చేసి వచ్చిన తన భర్తకును తృప్తికరముగా భోజనము పెట్టెను. తరువాత ఆచార్యులవారు దంపతులను ఆశీర్వదించి శిష్యులతో ప్రయాణమై వెళ్లిరి.

వరదార్యుడు "ఈ భోజనసామగ్రి ఎచటనుండి తెచ్చితి" వని భార్యను ప్రశ్నించగా జరిగిన వృత్తాంతమంతయు చెప్పెను. అపుడు వరదార్యుడు "ఆ వర్తకుని కామవాంఛను తీర్చుటకు వెళ్ళు"మని చెప్పగానే ఆమె ఆ వర్తకుని ఇంటికి వెళ్ళెను. ఆ వర్తకుడు ఆ తల్లిని చూడగానే నమస్కారము చేసి, "తల్లీ, నీవు మహాదేవతవు. నాతప్పు మన్నించు. నా కళ్లు తెరవబడినవి. ఇకమీద ఎన్నడు తప్పుచేయను" అని వేడుకొనగా ఆమె ఆయనను మన్నించి, తిరిగి ఇంటికి వచ్చి, జరిగిన వృత్తాంతమును భర్తకు చెప్పెను. ఆయన చాలా సంతోష మొందెను. చుట్టుప్రక్కలవారందరు పరిత్తిక్కొల్లెనాచ్చియార్‌ను పొగడిరి. నిజమైన వైష్ణవులు వీరేయని తిల్యాకూడ స్తుతించింది.

ధనవంతుడైన, లోభియైన యజ్ఞేశుడు సిగ్గుజెందినవాడై 'నా తప్పు క్షమించు' మని రామానుజాచార్యుని వేడుకొనెను. 'దీనజన వైష్ణవులను సత్కరించుచుండు' మని ఆచార్యులు చెప్పెను.

## 11. కాంచీపురరాజగు కులోత్తుంగుని దుష్టవర్తనము

కులోత్తుంగుడు శైవమతస్థుడుగాన తన ఉద్యోగుల లోను, రాజ్యములోను వైష్ణవు లుండగూడదని నిశ్చయించుకొని శైవమతము నవలంబించని వైష్ణవులను బందిఖానాలో వేయించెను. సోమదేవుడను వైష్ణవుని ఉరిదీయించెను. అనేక మందిని నరికించెను.

శ్రీ రామానుజాచార్యుని కూడ పట్టుకొని బందిఖానాలో వేయించవలెనని ఆశ్రమమునకు భటులను పంపెను. అపుడు రామానుజులు స్నానమునకు వెళ్లియుండెను. కూరేశు డనెడి శిష్యుడు గురువుగారి కాషాయాంబరములను ధరించి 'నేనే రామానుజుడ'నని చెప్పి భటులవెంట వెళ్ళి, రాజుగారితో తీవ్రముగా శాస్త్రధర్మము ననుసరించి వాదము చేసెను. రామానుజుని గురువుకూడ రాజుతో వాదించెను. అందుకు రాజు క్రోధము తెచ్చుకొని వారిరువురి నేత్రములను తీయించి గ్రుడ్డివారిని చేసి బైటకు పంపించి పొమ్మనెను. వారిరువురును శ్రీరంగమువైపునకు ప్రయాణమై పోవుచుండగా గురువు ఒక అరణ్యము మధ్య మరణించెను. కూరేశుడు సుందరపర్వతముపైకి వెళ్లి యుండెను.

## 12. రామానుజుని అజ్ఞాతవాసము

శ్రీ రామానుజుని రాజభటులు తీసికొనిపోయి కారాగారములో నుంచెదరేమో యను సందేహము వైష్ణవులకు గలిగినందున శ్రీ రామానుజుని ఈరాజ్యములో నుండనీయక ప్రక్కరాజ్యమునకు పంపుట మంచిది యని నిశ్చయించుకొని రామానుజాచార్యులకు చెప్పిరి. అందుకు

ఆచార్యులు మొదట ఇష్టపడకపోయినను తరువాత సమ్మతించి ఒకనాటి రాత్రి బయలుదేరి తన బ్రాహ్మణ శిష్యురాలగు కొంగుపిరాట్టి ఇంటికి తెల్లవస్త్రములను ధరించి వచ్చెను. ఆమె భర్త అళగేశుడు శైవమతస్థుడైనప్పటికీ రామానుజుని గౌరవించెను. కూరేశుని రాజభటులు తీసికొని వెళ్లినపుడు రామానుజునే రాజభటులు బంధించి తీసికొని వెళ్లినట్లు భావించి కొంగుపిరాట్టి దుఃఖముతో నుండెను. ఆచార్యుని దర్శనమైన తరువాత సంతోషము నొందెను. రామానుజులు అచట కొన్నిదినములుండి ప్రయాణమై మైసూరునకు వెళ్లి అచట విశిష్టాద్వైతమత ధర్మములను బోధించుచు అచటివారిని వైష్ణవులుగా మార్చుచుండెను. మైసూరురాజు అగు విఠలరాయలు, రాణియగు శాంతలాదేవియు జైనమతస్థులైనప్పటికి శ్రీ రామానుజుని బోధలు విని సంశయములు తీర్చుకొని వైష్ణవ మతము నవలంబించిరి. రాజభవనములో కొన్నిరోజు లుండి అచటనుండి ప్రయాణమై యాదవగిరి వైపునకు వెళ్లిరి.

## 13. కులోత్తుంగుని మరణము

కులోత్తుంగుడు చిదంబరములోని విష్ణుదేవాలయము లను నేలమట్టము చేయించెను. విగ్రహములను సముద్రములో పారవేయించెను. వైష్ణవులను చంపించుచుండెను. అందు వలన అనేకులు 'రాజు నాశనమగుగాక!' యని శాపము లిచ్చిరి. శ్రీరంగ దేవాలయమును, తిరుపతి దేవాలయమును పడగొట్టించి నేలమట్టము చేయించినచో వైష్ణవమతము

వశించి శైవమతము స్థిరముగా నుండగలదని ఆలోచనలు చేయుచున్నారు.

ఇంతలో కులోత్తుంగుని కంఠములో కురుపు పుట్టినది. అది వైద్యులకు లొంగక పెరుగుచు బాధ అధికమగు చుండెను. రాజు తాను చేసిన, చేయించిన పాపపు కర్మల నన్నిటిని వర్ణించుకొనుచు, భయపడుచు, దుఃఖపడుచు శ్రీరంగము వైపునకు సేనలను పంపవద్దని ఆజ్ఞాపించి తిల్య చేత నర్తన చేయించుచు, చూచుచు వైష్ణవమతమును రాజ్యమంతటను నిరాటంకముగా ప్రచారము చేసికొనవచ్చునని చాటింపు వేయించి, బందిఖానాలో నున్న వైష్ణవులను విడిపించుడని చెప్పి తిల్య చేసిన భగవన్నామ గానమును వినుచు ప్రాణమును వదలెను.

## 14. శ్రీ రామానుజ దర్శనము

చోళరాజ్యములో మతస్వాతంత్ర్యము ప్రకటింపబడిన వెంటనే వైష్ణవులు యాదవగిరిలో విష్ణ్వాలయమును నిర్మింప జేయించి ఉత్సవము చేయించుచున్న శ్రీ రామానుజాచార్యుల వద్దకు వెళ్లి కులోత్తుంగుని మరణవార్త, మతస్వాతంత్ర్య ప్రకటన మున్నగు జరిగిన విషయములను తెలియజేసి శ్రీ రామానుజాచార్యుని తిరుపతిక్షేత్రమునకు తీసికొని వచ్చిరి. అచట రాజుగారి సహాయముతో దేవాలయమును నిర్మింప జేయించి అందులో చిదంబరములో గల గోవిందరాజస్వామి దేవాలయమును పడగొట్టుటకు వచ్చిన కులోత్తుంగుడు సైన్యమును తిల్య నర్తనలతో

మైమరచియున్న సమయములో ఉత్సవ విగ్రహములను తిరుపతికి జేర్చిరి. ఆ విగ్రహములను శ్రీ రామానుజునిచే ప్రతిష్ఠింపజేసి, తిల్ల గోవిందరాజస్వామి దేవాలయము అని పేరుపెట్టెను.

శ్రీ రామానుజాచార్యులు తిరుపతినుండి శ్రీరంగ క్షేత్రమునకు వెళ్లిరి. అచట శిష్యు లందరు చేరిరి. తన కొరకు చాలా కష్టపడిన కూరేశుడు సుందరపర్వతము నుండి నిదానముగా వచ్చి ఆచార్యులను కలిసికొని జరిగిన విషయముల నన్నిటిని వివరించెను. రామానుజులు చాలా చింత నొందెను. ఆశ్రమములో నుండి అనేకగ్రంథములను వ్రాసెను.

## 15. శ్రీ రామానుజ ధర్మములు

1. తినగూడని పదార్థములను తినగూడదు.

2. సమస్తమును వదలి భగవంతునికై తీవ్రముగా ఆరాటపడవలెను.

3. భగవంతునే ఎల్లప్పుడు ధ్యానించుచుండవలెను.

4. శాస్త్రపఠన చేయవలెను. దేవుని పూజించవలెను. తల్లిదండ్రులను గౌరవించుచుండవలెను. బాధలో నున్న మానవాది ప్రాణుల సేవ చేయుచుండవలెను.

5. అందరి మేలును కోరుచుండవలెను.

6. మనోవాక్కాయములతో చెడ్డపనులు చేయరాదు.

7. నిష్కపటముగా వర్తించుచుండవలెను.

8. ఎల్లప్పుడును సంతోషముగా నుండవలెను. భగవంతుడు ఉద్ధరించునను నమ్మక ముండవలెను.

9. భగవత్ప్రభావమును, భగవత్తత్త్వమును గుర్తించి భజించుచుండవలెను.

10. ఈ జగములో 'నేదియు నాదిగాదు, సర్వము భగవంతునిదే' యనుకొనుట విద్య యగును. 'నాది, నేను కర్తను' యనుకొనుట అవిద్య యగును.

11. భగవంతుని నిరంతరమును ధ్యానించుచుండగా చివరకు జీవుని తనలో కలుపుకొనును. ఇదే మోక్షము.

12. సృష్టికి, దేవునికి, వ్యక్తికి ఉన్న సంబంధమును గూర్చిన విశ్వాసమే మత మనబడును.

13. ప్రపంచము మిథ్యకాదు, పరిణామశీలమైనది. పరబ్రహ్మముయొక్క శరీరము ప్రపంచమగును.

14. భగవంతుడు నిర్గుణుడు కాడు. తనకు బాధగలిగించని కళ్యాణగుణములు గలవాడు.

15. పరబ్రహ్మము యొక్క అంశము జీవుడు, జీవాంశము. శరీరము, జీవులు భిన్నులుగా నుందురు.

16. శిష్యులలోని జాతిభేదమును నివారణ జేయుట

శ్రీ రామానుజుని శిష్యులలో పంచములు కూడ గలరు. బ్రాహ్మణ శిష్యులు పంచమజాతి శిష్యులను అసూయతో చూచుచున్నారు. అందువలన ఆ భేదమును అణచదలచినవారై వృద్ధులైన శ్రీ రామానుజాచార్యులు ప్రతిదినమును కావేరీనదికి స్నానమునకు వెళ్లునప్పుడు బ్రాహ్మణ శిష్యుని భుజముపై చేయివేసికొని వెళ్లుచు, స్నానానంతరము ఆశ్రమమునకు వచ్చునప్పుడు పంచమజాతి శిష్యుని

భుజముపై చేయివేసికొని మెల్లగ నడచి వచ్చుచుండెను. ఇట్లు చేయుట బ్రాహ్మణులకు కష్టముగా నున్నందున ఆచార్యులతో ఒకనాడు బ్రాహ్మణులు చెప్పినదేమన, "ఆచార్యా, ఇకనుండి తమరు స్నానమునకు వెళ్లునపుడు పంచముని భుజము నాధారముగా జేసికొని వెళ్లండి. పరిశుభ్రముగా స్నానముచేసి తిరిగి వచ్చునపుడు బ్రాహ్మణుని భుజము నాధారముగాజేసికొని రండు" అని చెప్పిరి. అందుకు రామానుజులు జాతిభేద మనెడి రోగము పోవుటకు ఇదే మంచిమందు యగునని చెప్పెను. 1137-వ సంవత్సరములో దివ్యధామమునకు శ్రీ రామానుజాచార్యులు చేరిరి. నూట ఇరువది సంవత్సరములు జీవించిరి.

## రఘునాథదాసు చరిత్ర

### 1. జననము, బాల్యము, వివాహము, గృహత్యాగము

ఒరిస్సా రాష్ట్రప్రాంతమున పూర్వము కృష్ణచంద్ర మహాపాత్ర యను జమీందారు గలడు. అతడు గొప్ప పరోపకారబుద్ధిగలవాడు. అతని భార్యపేరు కమలాదేవి. వీరికి రఘునాథుడు అను పేరుగల కుమారుడు గలడు. అతనికి యుక్తవయస్సు వచ్చినతరువాత కలావతీ పురవాసుడైన గంగాధర కరణము యొక్క కుమార్తె అన్నపూర్ణ యను బాలిక నిచ్చి మహావైభవముగ వివాహము చేసిరి. అన్నపూర్ణ చక్కని శీలవంతురాలు. అత్తవారింటికి వచ్చిన తరువాత భర్తకును, అత్తమామలకును సేవచేయుచుండెడిది.

కొంతకాలమునకు ఆ రాజ్యమునకు గొప్ప కరువు వచ్చెను. అందువలన జమీందారు ధనమునంతను కూడ ఖర్చుపెట్టెను. కృష్ణచంద్రుడు అవసానకాలము వచ్చి మరణించెను. కమలాదేవి సహగమనము చేసెను.

రఘునాథుడు ఇల్లు, వాకిలి కూడ లేకుండ సర్వమును పేదలకొరకు వ్యయము చేసెను. కారుణ్య హృదయులకు ప్రాణముకంటె పరోపకారమే గొప్పది.

రఘునాథుడు సర్వదా భగవన్నామ భజన, స్మరణ, ధ్యానములను చేసికొనుచు, గ్రామములందు తిరుగుచు భిక్షాటనచే ఆకలిబాధను శాంతింపచేసికొనుచుండెను. భార్యయగు అన్నపూర్ణను మామగారు తన ఇంటికి తీసికొని వెళ్లెను. ఆమె భర్తపై దృష్టినుంచుకొని భగవంతుని రాత్రింబవళ్లును ధ్యానము చేయుచు భర్తరాకకై ఎదురుచూచుచుండెను.

రఘునాథుడు ఒక గురువు నాశ్రయించి పంచ సంస్కార సంపన్నుడై గుర్వాజ్ఞ గైకొని పూరీజగన్నాథ క్షేత్రము జేరి శ్రీ జగన్నాథుని దర్శించి "హే పతితపావనా! అనాథరక్షకా! దీనబంధో! కరుణాసాగరా! నీ చరణంబులే నాకు దిక్కు. నా తల్లిదండ్రులు నన్ను దిక్కులేని వానినిగా చేసి స్వర్గమును జేరిరి. నీవాడ నంటిని. నీవే నాకు తల్లివి దండ్రివి. సర్వము నీవే" యనుచు పాదములపై బడి లేవక విలపించుచుండెను. అపుడు జగన్నాథునికి కృపగల్గి, "ఓ రఘునాథా! నీవు ఏవిధముగను భయపడకుము. నీవు నావాడవైతివి. ఇక్కడ ప్రసాదమును భుజించుచు నా నామస్మరణ,

సంకీర్తనాదులలో మగ్నుడవై నిర్భీతితో, నిర్విచారముగ మండు" మని జగన్నాథుడు రెండుచేతులు పైకెత్తి యభయ హస్తమిచ్చినట్లు కనబడెను. అప్పటినుండి రఘునాథుడు ఆలయములో నివసించుచు భగవన్నామస్మరణ ధ్యానము లతో ఆనందముగా కాలము గడుపుచుండెను,

గంగాధరకరణము దరిద్రుడైన తనఅల్లుడు సాధు సన్న్యాసులలో కలిసిపోయెనో, మరణించెనో యని నిశ్చ యించుకొని కొడుకులతో ఆలోచించి కూతురగు అన్న పూర్ణకు పునర్వివాహము చేయదలచి ఆమెకు తెలియనీయ కుండగనే రాజమంత్రి కుమారునకు ఫాల్గుణ శుక్ల పంచమి నాడు అన్నపూర్ణ నిచ్చి పెండ్లిచేయుటకు నిశ్చయించెను.

తన పునర్వివాహ విషయము అన్నపూర్ణకు రహస్య ముగా తెలియగానే పిడుగుపడినట్లయినది. "ఛీ, నా తండ్రి నా పాలిట పరమశత్రువు. నా ప్రాణములుండగా మరల వివాహమాడను" అని నిశ్చయించుకొని, "ఓ సర్వేశ్వరా! హేప్రభో! ఆర్తత్రాణపరాయణా! నీవే నా తల్లివి, తండ్రియును. నా తల్లి, తండ్రి, అన్నలు నా శత్రువులైరి. ద్రౌపదీ మానరక్షకా! గజేంద్రపాలకా! నన్ను కాపాడుము. ఈసమయములో నీవు తప్ప నన్ను కాపాడు వారు లేరు తండ్రీ" అని వేడుకొనుచునుండగా తన భర్త యగు రఘునాథుడు కౌపీనధారుడై పిచ్చివానివలె శ్రీ జగ న్నాథ క్షేత్రములో తిరుగుచున్నట్లు ఇతరుల ద్వారా తెలిసినది. ఆ ఊరిలో కొంతమంది షావుకారులు జగన్నాథ క్షేత్రమునకు ప్రయాణమగుచుండుట తెలిసికొని, తన భర్తకు ఒక ఉత్తరమును పంపదలచి యిట్లు వ్రాసెను.

## 2. భార్య లేఖ

"హే ప్రాణనాథా! నేను మీ చరణదాసిని. నాదుఃఖ సమాచారము వినెదరుగాక! నా తల్లిదండ్రులు పరమ దుర్మార్గులై రాజమంత్రి కుమారుడైన వసుమహాపాత్రకు నన్నిచ్చి వివాహముచేయ సమకట్టినారు. లగ్నము ఫాల్గుణ శుద్ధ పంచమి. మీ దాసియందు కృపయున్న యెడల ఆలస్యముసేయక త్వరలో వచ్చి రక్షించవలసినది. రోజులు లెక్క పెట్టుకొనుచుందును. వచ్చుట, రాకపోవుట మీ యిచ్ఛయై యున్నది. ఈలోపున తమరాక కెదురు చూచు చుందును. లగ్నము లోపున మీరు రాని యెడల ప్రాణము లను త్యజించియైన నా ధర్మమును కాపాడుకొందును. ఇవియే నా నమస్కారములు."

షావుకారులు దినదిన ప్రయాణము చేయుచు జగన్నాథ క్షేత్రమునకు చేరి పలుచోట్ల తిరిగి, పలువుర నడుగుచు చివరికి రఘునాథుని గుర్తించి జాబు నిచ్చిరి. దానిని రఘునాథుడు చదువుకొని, ప్రియసతిని గుర్తునకు తెచ్చుకొని దుఃఖసాగరములో మునిగినాడు. "ఫాల్గుణ శుద్ధ పంచమి యిక పదిరోజులే గలదు. నెలరోజులు నడిచినచో అత్తవారింటికి చేరగలను. నే నేమిచేయగలను? పదిరోజులలో చేరనిచో ప్రియసతి మరణించును" అని చింతించుచు శ్రీ జగన్నాథుని పాదములపై బడి వేడుకొనెను.

## 3. జగన్నాథుడు రఘునాథుని క్షణములో అత్తవారింటికి జేర్చుట

"హే ప్రభో! ఈసమయమున ఈ విపత్తునుండి నన్ను నీవు తప్ప రక్షించువా రెవరు? హే దయాళో! భక్తుల

విపత్తులనెడి అంధకారమునకు సూర్యునివంటివాడవు. హే ఆపదోద్ధారకా! కేవలము నన్ను నమ్ముకొనియున్నదియు, సకలసుఖములను, ఆహార విహారములను త్యజించి నా దర్శనము కొఱకే జీవముల నిల్పియున్నదియు నగు ప్రియసతి యొక్క ప్రాణములు కాపాడు మార్గము జూపుము. నీవు సర్వాంతర్యామివి. నీకు తెలియని సమాచారము లేదు. నన్ను రక్షించుము. నన్ను రక్షించు వరకు నీ పాదములనుండి లేవను. ఆహారపానీయములు ముట్టను. పోయిన ప్రాణములు పోనిమ్ము. నీ దయ యెట్లున్న నట్లు జరుగు" నని విలపించి విలపించి భగవంతుని అనేకవిధములుగా ప్రార్థించెను.

రాత్రి చాల సమయము గడిచిపోయినది. రఘునాథుడు ప్రార్థించి, ప్రార్థించి సొమ్మసిలెను. తన్మయత గలిగినది. భక్తుని ఆర్త దీనాలాపములతో భగవంతుని హృదయము కరిగినది. భక్తుని మనోరథ మీడేర్చకుండ నొక నిమిషమైనను నిలునలేకపోయెను. జగన్నాథస్వామి తన యోగ మాయచే భక్తరఘునాథుని నిద్రావస్థలోనే కమలావతీ పురమున గంగాధరకరణముయొక్క భవనము వద్దకు జేర్చెను.

సూర్యోదయమైనది మన రఘునాథుడు బాహ్యస్మృతి గలవా డయ్యెను. నలుదిక్కుల జూచినాడు. "ఏమిది? జగన్నాథక్షేత్రమేది? భగవానుని దివ్య గోపుర మేది? ఇదే యూరు? నాకేమైన చిత్తభ్రాంతి గలిగినదా? స్వప్నమా? లేదే! జాగ్రదవస్థలోనే యుంటినే! నా యెదుట గనుపడు భవన మెవ్వరిదై యుండనోపును?"

ఈవిధముగా నాలోచించుచు దారి నెవరో నడచుట గాంచి, "నాయనా! ఇది యే యూరు? ఈభవన మెవరిది?" అని యడిగెను. అందుల కాతడు "ఇది కలావతీపురము. ఈ మేడ గంగాధరశరణముగారిది" అని చెప్పెను.

రఘునాథుడు వివాహమునకు దప్ప మరల మామగారి యూరు చూచియుండక పోవుటచే గుర్తుపట్టలేక పోయెను. ఆతని మాటలను వినునప్పటికి జగన్నాథునకు తనయందు గలిగిన నిర్హేతుకాతిశయ కటాక్షమున కొక్కసారిగా పొంగి పొరలి వచ్చిన యానందమును భరించలేక మూర్ఛ బోయి కొంతతడవునకు తెలివి గలిగి "హే పరమదయా స్వరూపా! నీ దాసులయందు నీకుండు కృపావేశ మెవ రెరుంగ గలరు! నీ భక్తుల మనోరథ మీడేర్చుటలో దయామూర్తి వగుటచే వారి యర్హతానర్హతలు జూడవు గదా! ఇప్పుడు నన్ను రక్షించుటకు కారణము నీ నిర్హేతుక కృప. దయానిధే! భక్తవత్సలా!" యనుచు గద్గదకంఠుడై పలుకుచు లేని నిలుచుండి పిచ్చివానివలె నృత్యము చేయుచు "మాధవా! గోవిందా! కేశవా!" యని కేకలు వేయసాగెను. ఇంతలో రఘునాథుని బావలలో నొకడు వాకిటికి వచ్చు నప్పటికి రఘునాథుడు కనబడెను.

మొదట గుర్తించలేకపోయినను చివరకు పోల్చుకొని రఘునాథుడే యని గ్రహించి ఇంటిలోనికి బోయి తల్లిదండ్రు లకు తెలియ జెప్పెను. వారు చెడ్డఆలోచనలో మునిగి యుండి రఘునాథు డిక రాడని మంత్రి కుమారునకు కూతురు నిచ్చి వివాహము జేసి ధనవంతునితో సంబంధము గలుపు

కొను యానందముతో నున్న వారగుటచే వారికి రఘునాథుడు వచ్చుట పిడుగువంటిదై వారి గుండెల కలచివైచినది. ఈ వార్త అకస్మాత్తుగా అన్నపూర్ణ చెవిని బడినది.

భర్తరాక వినగానే ఆనందసాగరములో మునిగినదై, "హే దీనదయాళో! భక్తులయందు నీకుండు దయ కంతు లేదు గదా!" యని పలికి సంతోషాతిశయముచే భూమిపై బడి మూర్ఛబోయెను. మూర్ఛదేరిన తదుపరి పరమాత్మకు అనేక నమస్కారముల నర్పించినది. ఆనందాశ్రువులు నేత్రమువెంట ప్రవహించుచున్నవి. ఆనందసాగరములో అన్నపూర్ణ మునిగి యున్నది.

గంగాధరుడు లోకమునకు భయపడి విషపూరిత సువర్ణ పాత్రవలె అల్లుని మర్యాదలతో నింటిలోనికి తీసికొనిపోయి స్నానము చేయించి, చిరుగుల కౌపీనమును దీయించి, మంచి బట్టలు గట్ట నిచ్చి పైకిమాత్రము గౌరవముగనే యుండెను. భోజనాదులు పూర్తియైన తరువాత నొక గదిలో నల్లుడు పరుండెను. అన్నపూర్ణ భోజనము చేసి మెల్లగా తన ప్రియనాథుడున్న గదిలోనికి పోయినది. భర్తతో నేమేని మాట్లాడుదమన్న నానందము, దుఃఖము రెండును హృదయములో డీకొని కలచివైచుటచే నోటమాట రాక నేత్రముల నీరు కార్చుచు నిలబడిపోయినది. రఘునాథుని స్థితియు నట్లేయై యిద్దరును తమభావములను చూపులతోనే తెలుపుకొనిరి. అన్నపూర్ణ తలవంచుకొని నెమ్మదిగా భర్త పాదము లొత్తుచున్నది. కొంతసేపటికి రఘునాథునకు నిద్రపట్టినది.

## 4. అత్తగారు రఘునాధునకు విషము పెట్టుట

ఇంటిలోనివా రందరు నెట్లయినను రఘునాధుని కడతేర్చు నుపాయ మాలోచించు చుండిరి. గంగాధరు డెక్కడో విషమును సంపాదించి యుంచినాడు. అల్లుని కొరకు పిండివంటలు చేయుచున్నది అత్తగారు. అన్నపూర్ణ తన భర్తకు విషముపెట్టు విషయములో తల్లిదండ్రుల దుష్ట ఆలోచనకు క్రోధము తెచ్చుకొనియు మౌనముగా నుండి ఆ యాపదనుండి భర్తను కాపాడవలెనని యోచించి "జగన్నాథమునుండి యొక్క రాత్రిలో నానాథుని యిక్కడకు జేర్చిన సర్వేశ్వరునికి ఈపని యొక లెక్కయా!" యని భగవంతునిపై భారమువైచి వంటయింటిలోనికి వెళ్ళెను.

తల్లి అల్లుడుగారికి విషపు పిండివంటలు చేయుచున్నది. అన్నపూర్ణకు అంతయు తెలిసినది. ఎటులైన వారి కుట్ర పెనిమిటికి చెప్పవలయునని చాల జాగ్రత్తగ ఆలోచించు చున్నది. అన్నపూర్ణ వంటయింటిలో నుండుట తల్లికి చాల కష్టముగా నున్నది. తల్లి కపటముతో ఇట్లనెను, "అమ్మాయీ! వంటయింటిలో నీవుకూడ నుండినగాని పనులు కావా? రాకరా కెన్నిదినములకో భర్త వచ్చినాడు. కొంచెము పరిచర్యయయిన చేయవద్దా! నీకు ప్రేమ యన్ననేమో తెలియదే! కాపురమెట్లు చేసెదవోగాని!! పిచ్చిదానా, పో" అని తల్లి కోపము చేసినది. పాపము అన్నపూర్ణ యేమి చేయగలదు!

మానవరూపమహాకాలసర్పములగు తల్లిదండ్రుల చర్యలకు క్రోధ విషాదములు పెనగొనిరాగా, సమయము

గానందున వాని నాపి, వారి ప్రయత్నములు ప్రియభర్తతో జెప్పి తగుజాగ్రత్త పడవలయునని భర్త పరుండు గదిలోనికి వెళ్లెను. అచట భర్త లేడు.

ఇంటనున్నచో నెటులైన తమకుట్ర బయటపడి తెలిసిపోవు నేమోయని బావమరదులు షికారునకని నెపము బెట్టి రఘునాథుని ఎక్కడికో తీసికొనిపోయిరి.

"ఏమైనను కానిమ్ము, భగవదేచ్ఛ యెట్లున్నదో? ఇంతవరకును అమానుష చర్యలచే మమ్ములను రక్షించిన వాడు ఇప్పుడు విడనాడునా" అని పరమాత్మపై భారము వైచి అన్నపూర్ణ ఒక తాటియాకు తీసికొని "ఫలాహారము లన్నియు విషమయములు.జాగ్రత్తవహింపుడు. భుజింపకుడు" అని వ్రాసి ఆ తాటియాకును తీసికొని వంటయింటిలోనికి పోయినది. తల్లికూడ నప్పు డింకొక పనిమీద బోవలసి యుండి "అమ్మాయీ, నే నిప్పుడే వచ్చెదను. నీ విక్కడనే జాగ్రత్తగా చూచుచుండుము" అని చెప్పి యామె వెళ్లినది. ఇదియును మంచి శకునమే యనుకొని అన్నపూర్ణ యా తాటియాకు నేదైన నొక ఫలాహారములో పెట్ట దలచి యత్త వారింటివద్ద నుండగా తనభర్తకు లడ్డూ లిష్టమని తెలిసినది కాన "నవియే ముందు భక్షించ నెత్తును. భగవదనుగ్రహ ముచే నీ లడ్డే ముందు వచ్చుగాక!" యని యొక లడ్డులో తాటియాకు నమర్చి నిశ్శబ్దముగా కూర్చున్నది.

మరల తల్లివచ్చి యామె పనిలో నామె యుండెను. ఫలాహారములు వండుట పూర్తి యయినది. ప్రొద్దు గ్రుంకినది. పెనిమిటిని, కుమారులను, అల్లుని ఫలాహారమునకు, భోజనము

నకు పిలిచినది. అందరును వచ్చి కూర్చుండిరి. అల్లునిపై మోసపు ప్రేమకు, గౌరవమునకు నేమి తక్కువ! తమ పని నెరవేరినదనియే వారి తలంపు. అల్లునకు ప్రత్యేకముగా చక్కని పెద్ద పీటవేసి బంగారు పళ్లెరములో భోజనము వడ్డించి, సువర్ణపాత్రంబున మంచినీరము పెట్టి—ఇట్లు మహా గౌరవముగా నన్నియు సిద్ధముచేసి యుంచిరి. రఘునాథుడు ఆ ఫలాహారములను, భోజనద్రవ్యములను ముందు త్రికరణ శుద్ధిగ శ్రీ జగన్నాథునకు నివేదనము చేసినాడు.

తరువాత మహాపతివ్రత అన్నపూర్ణ యోచన ప్రకారము రఘునాథుడు తాటియాకు పెట్టబడిన లడ్డునే ముందెత్తి చిదిపినాడు. దానిలోనుండి తాటియాకొకటి క్రిందబడినది. 'ఏమిది' యని తీసి చదివినాడు. పాపమెంతయో ఆత్రముతో భార్యయగు అన్నపూర్ణ చిన్నకిటికీనుండి చూచుచున్నది. భర్త తాటియాకు దీయుట, చదువుట కూడ జూచినది.

"ఇక భయములేదు. తమ పాలిట పరమాత్ముడు గలడు" అని ధైర్యముతో నక్కడనుండి అన్నపూర్ణ వెడలిపోయినది.

ఇక్కడ రఘునాథుని మనస్సు సందిగ్ధావస్థలో పడిపోయినది. ఏమిచేయుట? పరమాత్మకు నివేదన చేసిన పదార్థము లనెడు ప్రసాదమును విడనాడుటయా, లేక విషపూరిత పదార్థములను భుజించి మరణించుటయా? ఇదే రఘునాథుని సందిగ్ధావస్థ. చివరకాలోచించినాడు. "ఛీ, పరమదుర్మార్గుడనై ఈ విషపూరిత పదార్థములను భగవంతు

నను నివేదించితిని. అట్టి నేను విషపూరిత పదార్థములను భుజించి మరణించుటయే నా యీ పాపకార్యమునకు శిక్ష. అంతియేగాని భగవన్నివేదిత ప్రసాదమును త్యజించు పాపిగలడా! ఈ శరీర మెప్పుడైనను మరణించవలసినదే, ఆపజాలము గదా! అయినప్పుడు దీని యందలి వ్యామోహముచే భగవత్ప్రసాదమును తిరస్కరింప తగునా!" యని దృఢనిశ్చయుడై భగవంతునిపై భారము వైచి భుజింప నారంభించెను.

సగము కంటె నెక్కువ భుజించినాడు. విషము పూర్తిగ తలకెక్కినది. ఇక కూర్చొనుటకు శరీరము స్వాధీనము తప్పినది. స్మృతికూడ పోయినది. పీటపైననే యొరిగినాడు. అనుకొనిన దంతయు జరిగినది. అతిక్రూర స్వభావులగు గంగాధరకరణము, కుమారులును భరించలేని యానందమున మునిగిపోయిరి. వారు చేతులు కడుగుకొని యా యింటికి తాళము వేసి బయటి ప్రయత్నములో నుండిరి. ఇక చేయవలసినదేమి? అందరు నిదురబోయిన తరువాత తమ యావరణలో పెద్ద గోయితీసి యా శవము నెవరికిని తెలియకుండ దానిలో పూడ్చివేయుటయే. ఇతర కూలీలను పిలువకుండ తండ్రి, కుమారులే స్వహస్తములతో గోతిని తయారుచేసిరి. ఇక నేమియు నెరుగనివారివలె వాకిటికి వచ్చి పరుండిరి. కాని వారి యంతరంగము లెట్లున్నవో యొక్కసారి పరికింతము. వారందరి హృదయములు తల్లడిల్లి పోవుచున్నవి. తెల్లవారినట్లు, ఎట్లో హత్య యూరిలో తెలిసినట్లు, రక్షకభటులు వచ్చి గృహమును చుట్టివేసినట్లు,

నేమేమో జాగ్రదావస్థలోనే స్వప్నముల గనుచుండిరి. కాదా మరి! ఎంత దుర్మార్గులైనను స్వహస్తములతో వారు చేసిన మొదటిహత్య యిదియే.

అన్నపూర్ణ మరల నొకసారి కిటికీలోనుండి చూచినది. ఏమిది! భయంకర దృశ్యము. తనభర్త పీటమీదనే శవమువలె పడియున్నాడు. దగ్గర మినుకు మినుకు మను దీపము వెలుగుచున్నది. తలుపులు తాళములు వేసియున్నవి. ఒక్కసారి కూలబడినది. "హే గోపాలకృష్ణా! పతితపావనా! దీనదయాళో! దిక్కులేని వారికి నీవే దిక్కు. రక్షకులు లేని భక్తులకు రక్షకుడవు నీవే. ప్రహ్లాద వరదా! విభీషణ అభయప్రదాతా! పాండవపక్షా!" యనుచు అనేక విధములుగా ప్రార్థనలుచేసి రక్షింపు మనుచు ఏడ్చి మూర్ఛ పోయెను.

## 5. విషభక్షణచేసి మరణించిన రఘునాథుని భగవంతుడు బ్రతికించుట

భక్తసంరక్షణకంకణధారి యగు సర్వేశ్వరుడు దివ్యజ్యోతులతో ప్రకాశించుచు రఘునాథదాసు వద్దకు వచ్చి తనచల్లని చేతులతో నాతని హృదయమును తాకెను. వెంటనే రఘునాథుడు నవనవోత్సాహపూరితమైన దివ్య చైతన్యశక్తితో నెమ్మదిగా కన్నులు తెరచినాడు. చతుర్భుజములతో, శంఖచక్రాయుధములతో, పూర్ణేందు వదనముతో, కనకకిరీటముతో, కౌస్తుభహారముతో నున్న భగవానుని దర్శించెను. రఘునాథునకు నోడలు తెలియక

నానందసాగరమున నోలలాడుచు, బాహ్యప్రపంచలజ్జాదుల దృష్టిలేక శ్రీరామకృష్ణాది నామములను పాడుచు నృత్యము చేయసాగెను. కొంతతడవునకు శ్రీకృష్ణపరమాత్మ పాదములపై బడి యనేకవిధంబుల కొనియాడి ప్రార్థించుచుండెను.

ఇంతలో అన్నపూర్ణకు స్మృతివచ్చి దుఃఖావేశ పరవశయై కిటికీవద్దకు వచ్చి మహాపతివ్రతయు, భక్తశిరోమణియు కూడ కాబట్టి శ్రీకృష్ణపరమాత్మను తానుకూడ సందర్శించగలిగి తనభర్త జీవించియుండుటను చూచి, సంతోషాతిశయము భరించలేక నృత్యము చేసి చేసి మూర్ఛనొంది పడిపోయెను. ఈవిధముగ శ్రీకృష్ణభగవానుడు భార్యాభర్తలిరువురకును సాక్షాత్కరించి, దీవించి యంతర్హితుం డయ్యెను.

అప్పటికి చాల ప్రొద్దుపోయి జగమంతయు పరిపూర్ణ సుషుప్తిలో మునిగియుండుటచే తమపని నెరవేర్చుకొనుటకిదియే మంచి సమయమని యెంచి తండ్రి, కుమారులు నెమ్మదిగా నింట ప్రవేశించి తాళముతీసి రఘునాధుని వద్దకు వచ్చిరి. ఆశ్చర్యము పెనగొన నందరు నిర్ఘాంతబోయిరి. ఏమది! అందరును రఘునాధుడు చనిపోయెను, తమ పీడ వదలినది అని తలంచి యిక శవమును పాతిపెట్టుటయే తడవని సమయము కొఱకు వేచియున్నవా రిప్పుడేమి చూచిరి? రఘునాధుడు కూర్చున్నాడు. బాహ్యస్మృతిలేక, "కృష్ణ రామ గోవింద నారాయణా, రామ కృష్ణ గోవింద నారాయణా" యని యఖండ సంకీర్తన జేయుచున్నాడు.

ఎంతటి దుర్మార్గుడైనను ప్రత్యక్షముగ నిట్టి ఘటనను చూచినప్పుడు తాత్కాలికముగనైనను మనస్సు మారును

గదా! వెంటనే నడుము బిగించుకొని మామగారు అల్లుని పాదములమీద పడినాడు. "మహానుభావా! నీవు సామాన్య మానవుడవు కావు. నేను చాల దుర్మార్గము ఆలోచించితిని. నా తప్పులు క్షమించవలయును. క్షమించెదనన్న నే లేచెదను" అని ప్రార్థించెను. "మామగారూ! మీరు నాకు పూజ్యులు. అట్టివారు నా కేమి అపకారము చేసెదరు? ప్రతిజీవియు తమ కర్మానుభవమే భోగించుచుండును. మంచి యనుభవించి నపుడు తనప్రయత్నమనుకొనును. చెడ్డ ననుభవించినపుడు తనకర్మను నిందించుకొనక యితరులపై నేర మారోపించు కొని పాపభోజియగు చున్నాడు. నా కర్మఫలము నే ననుభవించితిని. మీరు నిమిత్తమాత్రులు. నా కేమియు మీ మీద ఆగ్రహముగాని, ద్వేషముగాని లేదు. క్షమించుట కేమున్నది" అని శాంతస్వభావమున నుడివి బయటకు వచ్చి భార్యను చూచి "సాధ్వీ! నే నిప్పుడే జగన్నాథమునకు పోవుచున్నాను" అనెను.

## 6. రఘునాధుడు జగన్నాథమునకు ప్రయాణమగుట

"ఇంతవరకు జగన్నాథుడు తన దయాస్వభావముచే మనల నెట్లు రక్షించెనో చూచితివిగదా! నీకు నాతో రావలయునని కోరికయున్న రమ్ము. కాకున్న మీ తండ్రి కోరిక ప్రకార మిక్కడనే యుండి సర్వసౌఖ్యముల ననుభ వించుము. నీవు వ్రాసి పంపిన యుత్తరమును చూచి నీ దుఃఖమును తొలగించుటలో నాకు బాధ్యత గలదు గాన భగవంతుని కరుణచే నిచ్చటకు వచ్చితిని. కాని నిన్ను

బలవంతముగ తీసికొని పోవుటకుగాదు. నీవే యాలోచించు కొని యెట్లు బాగని తోచునో యట్లు చేయవచ్చును. నా నిర్బంధ మేమియు లేదు.”

భార్య : నాథా! మీ రింతకాలమునుండియు మీ పరమ పవిత్రపాదారవింద దర్శనము లభింపజేయకుండినను, మరల మిమ్ము చూచు భాగ్యము ఎప్పుడైన గలుగు రోజులు రాక పోవునా యను నొక్క యీ యాశతోడనే నింతవరకును ప్రాణముల నిల్పియున్నదానను. మీ పాదసేవ జేసి యెట్లైన నీ జన్మమును ధన్యతచేసి కొందమని నా తలంపుగాని, ఈ తుచ్ఛాతితుచ్ఛసంసారవిషయసుఖంబుల ననుభవించుచు నతి దుర్లభమైనదియు, క్షణభంగురమైనదియు నగు నీ మానవ దేహమును వృథాచేయు కోరిక లేదు. మీ పాదసేవాభాగ్య మున నాకు వివేకజ్ఞానము దృఢపడినది” అని చెప్పుచు బయలు దేరపోయెను.

తండ్రి అడ్డమువచ్చి “అమ్మా! ఈ భిక్షుకుని వెంట బోయి యేమి సుఖము లనుభవించెదవు? ఇంటనుండిన మహా వైభవము లనుభవింపవచ్చునుగదా! అదియునుగాక మంత్రి గారి కుమారున కిచ్చి నిన్ను వివాహము చేయదలచుకొంటిమి. మహారాజసౌఖ్యము లన్నియు ననుభవింపవచ్చును. పిచ్చి దానా! సిరిరా మోకా లొడ్డువారు గలరా? మామాటలు విని ఇంట నుండుము. స్త్రీల కిచ్చవచ్చినట్లు పో దగదు” అని బుద్ధులు చెప్పెను.

అన్నపూర్ణ క్రోధముతో, “తండ్రీ! నీవు నా పతినుండి నన్ను విడదీసి వ్యభిచారిణిగా చేయదలచుకొంటివా?

ప్రాణముండగ పరపురుషుడు నన్ను తాకగలడా! పతివ్రతల శాపాగ్నికీలల కెంతమంది దుర్మార్గుల వంశము లారినవో తెలియకున్నావు. మీరును, మీ వంశమును కొలదికాల మైనను మనవలయునని కోరికయున్నయెడల నన్ను నిర్బంధింపకుడు. నా పతితో బోనిండు. లేకున్న నిప్పుడే ప్రత్యక్ష ఫలిత మనుభవింపగలరు" యని కోపాగ్ని కురియుచు పలుకగా తండ్రియు, సోదరులును భయపడి నిశ్చలముగ నుండిరి.

మామ: రఘునాథా! నాపై కోపగింపకుము. నా కూతురు నన్నపూర్ణ నిదిగో, నీచేతి కిచ్చుచున్నాను. నా తప్పు లన్నియు క్షమించవలయును. నా సంసారమునకు ముప్పు కలుగకుండ మాత్రము దీవించుము. దయయుంచుము" అని వినయముగ కూతురు నప్పగించెను.

రఘునాథుడు, అన్నపూర్ణయును 'జై జగన్నాథా' యని పూరీ జగన్నాథమునకు బయలుదేరిరి.

## 7. మంత్రికుమారుడు రఘునాథుని చంపుటకు వచ్చుట, భగవంతుడు రఘునాథుని రక్షించుట

గంగాధరుని భార్య మంత్రివద్దకు ఒక మనిషిని పంపి, "నీ కోడలగు అన్నపూర్ణ నొకబికారి బలవంతముగ తీసికొని పోవుచున్నాడు. బలమున్న, శౌర్యమున్న నతనిని జంపి కోడలిని తెచ్చుకొనవలసిన" దని చెప్పించెను.

వెంటనే మంత్రికుమారుడు గుఱ్ఱపుసైన్యమును దీసికొని వారి జాడ నరయుచు పోయి, "ఓరీ నీచుడా! పరమ దుర్మార్గుడా! ఏమిరా, నా హృదయధనమగు నీ కన్య

నెత్తుకొనిపోవుచున్నావు. బ్రతుకదలతువేని యిప్పుడే ఈ బాలను విడిచి యెందైన కాలికొలది పర్వెత్తుము. లేకున్న నిప్పుడే నీ ప్రాణముల హరింపగల" నని గద్దించి పలికెను. అందులకు అన్నపూర్ణ మిక్కిలి భయపడి తల్లిదండ్రుల దుర్మార్గమునకు విచారపడెను.

రెండవవైపునుండి ఇద్దరు రాజకుమారులు రెండు గుర్రములనెక్కి కోదండ బాణముల ధరించి రఘునాధుని దగ్గరకువచ్చి, "మీకేమియు భయము లేదు, మా వెంట రండు. మిమ్ముల నెవరైన నేమి జేసెదరో చూచెద"మని చెప్పిరి. దంపతులు వారివెంట బోవుచు ఇదియంతయు దయామయుని లీలయని గ్రహించి యానందించుచుండిరి. మంత్రికుమారుని సైన్యమునకు భగవంతుని సైన్యము లక్షలుగా కనబడుటచే భయపడి పారిపోయెను.

భక్తదంపతులగు రఘునాధుడు, అన్నపూర్ణయు సుఖముగా పూరీజగన్నాథ క్షేత్రమునకు చేరిరి. వారికువురు జీవితపర్యంతము భగవన్నామ సంకీర్తన, పూజ, భగవల్లీలా పఠన శ్రవణములు, జప ధ్యానములు చేసికొనుచు చివరకు విష్ణుసాయుజ్యము నొందిరి.

జై, అన్నపూర్ణ రఘునాథదాసులకు జెయ్!

## కుమారుని రక్షించుకొనిన శ్రీకృష్ణభక్తురాలు

ఒక ఊరిలో ప్రతిదినమును శ్రీకృష్ణుని పూజించుచు, స్తుతించుచు, జపించుచు, ధ్యానించుచు నుండెడి భక్తురాలు కలదు. ఆమె కొక కుమారుడు కలడు. అతనికి జబ్బు చేసినది. ఎన్ని మందులు ఇప్పించుచున్నను రోగము తగ్గక అధిక మగుచుండెను. భక్తురాలు తనకుమారునకు అంత్య కాలము వచ్చినట్లు నిశ్చయించుకొని శ్రీకృష్ణభగవానుని రాత్రిం బవళ్లును నిద్రపోక ధ్యానించుచు, దుఃఖపడుచు "కృష్ణా! దీనదయాళో! భక్తవరదా! ఈకుమారుని యిచ్చినది నీవేగదా! రక్షించవా ? నాపై కృపలేదా ? నన్ను దిక్కులేని పక్షిని చేసెదవా" యని వేడుకొనుచుండగా పెద్దవర్షము కురియసాగెను. ఆ వర్షములో తడియుచు ఒక బాలుడు తనఇంటిలోనికి వచ్చెను. ఆమె ఆ బాలునితో మాట్లాడి పొడిగుడ్డలు తీసికొనివచ్చుటకు గదిలోనికి వెళ్ళినది. ఇంతలో వచ్చిన బాలుడు రోగముతో నున్న బాలుని నిమురుచు, పలుకరించి మాయమయ్యెను. భక్తురాలు వచ్చిచూడగా వచ్చిన బాలుడు కనుపించలేదు. తనకుమారుడు లేచి కూర్చొని యుండుట చూచి మహదానందము నొంది వచ్చిన బాలుడు శ్రీకృష్ణభగవానుడే యనుకొని తన కుమారునివలన వచ్చిన బాలుడు తన్ను లేపి మాట్లాడి వెళ్ళిన విషయమును తెలిసికొని విశేషముగ భగవానుని కృపను వర్ణించుకొనుచు పరమానందముతో నుండెను. ఆమె కుమారుడు క్రమముగా పూర్ణారోగ్యవంతుడయ్యెను.

## భర్తను బ్రతికించుకొనిన శ్రీకృష్ణభక్తురాలు, గాయత్రి

గాయత్రి యను బాలిక తన నాయనమ్మ చేయుచుండు శ్రీకృష్ణపూజకు సహాయము చేయుచు నాయనమ్మతో కలిసి పూజ చేయుచుండును. నాయనమ్మవలె కూర్చొని జప మాలతో జపము చేయుచుండును.

ఒకనాడు స్వయముగా శ్రీకృష్ణునకు లడ్డూలు పెట్టి తినిపించెను.

నాయనమ్మ చెప్పుచున్న భాగవతములోని శ్రీకృష్ణ లీలలను శ్రవణము చేయుచు తన్మయత్వము జెందుచుండును.

నాయనమ్మ ద్వారా భక్త మీరాబాయి దివ్యచరిత్రను విని మహదానందము నొందెను.

గాయత్రి ఒకనాడు శ్రీకృష్ణునితో "కృష్ణా! నాకు అన్నదమ్ములు లేరు. కాన నీవు నాకు అన్నగా నుండుట సమ్మతించు" మని వేడుకొని సమ్మతింపజేసెను.

గాయత్రికి యుక్తవయస్సు వచ్చిన తరువాత వివాహము చేసిరి. భర్తపేరు మోహనుడు.

గాయత్రి అత్తవారింటికి వెళ్ళునపుడు శ్రీకృష్ణ విగ్రహమునుకూడ తీసికొని వెళ్లెను.

గాయత్రి ప్రతిదినము పూజ, భజనలు, జపమును చేయుచుండుట భర్త యగు మోహనుడు చూచి అయిష్టత చూపెడువాడు.

నాయనమ్మ గాయత్రికి చెప్పిన మూలమంత్రములు :

1. గాయత్రీ! నీవు నిత్యమును ఆ శ్రీకృష్ణభగవానుని నమ్మి

ఉండుము. 2. సేవలో సోమరితనముచూపకుము. 3. సంఘర్షణ (కలహములు) వచ్చే లక్షణాలు కనుపిస్తే మధుర మంద హాసంతో త్రోసివేయడానికి ప్రయత్నించుము. 4. భర్త అభిలాషలో నీ కాంక్షలు సమ్మిళితంచెయ్యి. వారి సుఖ విశ్రాంతుల మీద విశేషంగా ధ్యానము నుంచుము.

నాయనమ్మ చెప్పిన విధముగానే గాయత్రి ప్రవర్తించు చుండుటవలన ఆమె భర్తకు, అత్తమామలకు, ఇరుగు పొరుగు వారికిని ప్రీతిపాత్రురాలయ్యెను.

కొంతకాలమునకు గాయత్రికి ఇరువురు కొడుకులు పుట్టిరి. వారు క్రమముగా పెరుగుచుండిరి.

ఒకనాడు కుమారులు పూజాగృహమునకు పోయి శ్రీకృష్ణ విగ్రహమును చూచుచు "అమ్మా! ఈ శ్రీకృష్ణుడు మాకు ఏమగును?" అని అడుగగా, "మామయ్య అగును" అని చెప్పెను. అప్పటినుండి గాయత్రి కుమారులు శ్రీకృష్ణ భగవానుని అత్యంత భక్తితో పూజ, భజనలును చేయు చుండెడివారు.

కొంతకాలమునకు భర్త యగు మోహనునకు పెద్ద జబ్బుచేసి మంచముపట్టెను. ఎన్నిమందులు వాడినను మోహనుని రోగము తగ్గుటలేదు. పిల్లలు "మామయ్యా! మాతండ్రిని రక్షించు" మనియు, తల్లి "అన్నయ్యా! నాభర్త రోగమును నివారణ చేయు" మనియు రాత్రిం బవళ్లు ప్రార్థనలు చేయుచుండగా, ఒకనాడు శ్రీకృష్ణుడు మోహనుని తట్టి లేపి తన నిజస్వరూపమును చూపెను.

మోహనుడు శ్రీకృష్ణునియొక్క అందమైన స్వరూప మును చూచి ఆనందములో మునిగియుండెను.

భార్యయగు గాయత్రి దగ్గరకు రాగా మోహను డిట్లు చెప్పెను, "మీ అన్నయ్యా శ్రీకృష్ణుడు నన్ను బ్రతికించినాడు. ఆయనను నేను మరువలేను. నా చింతలు, బాధలు, భయ ములు నశించినవి" అని సంతోషాతిశయమును వెలిబుచ్చెను.

గాయత్రి, మోహనుడును భగవానుని భజించుచు చివరికి విష్ణుసాయుజ్య మొందిరి.

## దేవుని సంకల్పమును నెరవేరనీయక వర్తించెదనని ప్రయత్నించియు, అపజయ మొందినవాని కథ

ఒక గ్రామమున ఒక మహాత్ముడు ఆధ్యాత్మిక జ్ఞాన ధర్మములను బోధించుచు దేవుని సంకల్పము ప్రకారమే సర్వమును వర్తించుచుండుననియు, దైవాజ్ఞకు వ్యతిరేకముగా వర్తించుటకు ఎవరికిని సాధ్యము కాదనియు, వారి వారి కర్మానుసారముగా జీవులు సుఖ దుఃఖ లాభ నష్టాదుల నొందుచుందురనియు బోధించెను. అపుడు ఒక యువకుడు లేచి "స్వామీ! నా కర్మానుసారముగా దేవుడు నాకు ఏమి విధించెనో చెప్పుడు. దానిని నేను పురుషప్రయత్నములో నెరవేరనీయక వర్తించెదను. నెరవేరినచో మీమాట నమ్మెదను. నెరవేరని యెడల మీమాటను నమ్మక యుండెదను" అనెను. వెంటనే ఆమహాత్ముడు "దేవుని సంక ల్పము ప్రకారము రేపు నీవు పాయసమును తినెదవు" అని చెప్పెను.

యువకుడు మరునాడు ఇంటిదగ్గరగాని, ఊరిలోగాని యుండిన యెడల ఎవరైనను పాయసమును పెట్టుదురేమో యని తలంచినవాడై ఊరునకు దూరములో అడవిలోగల పెద్ద వృక్షముపై కెక్కి కూర్చొనెను.

కొంతసేపటికి పెండ్లివారు చాలాదూరమునుండి వచ్చుచు అలసినవారై ఆ వృక్షముక్రింద కూర్చొని పాయసమును వండుకొని త్రాగి వెళ్ళవచ్చునని నిశ్చయించుకొని పొయ్యపై పాయసపు పాత్రనుంచి వండుచుండగా కనుచూపు దూరములో దొంగలు వచ్చుచుండుట కనబడెను. వెంటనే పొయ్యిపై గల పాయసపు పాత్రను కూడ విడిచి పెండ్లివారు పారిపోయిరి. దొంగలు వచ్చి చూచి ఇందులో విషము కలిపియుండవచ్చునేమో యని తలచినవారై ఒక్కమనిషి యైనను యుండక వెళ్ళరని భావించి, నలువైపుల జూచిరి. ఎవ్వరూ కనబడలేదు. చివరకు చెట్టుమీద మనిషిని చూచి లాగుకొనివచ్చి "కొంచెం పాయసమును త్రాగు" మనిరి. అతడు "నేను త్రాగ" ననెను. ఎంతచెప్పినను త్రాగనందున వీపుపై గుద్దులు గుద్దుచు "త్రాగువరకు వదలిపెట్ట" మనిరి. అప్పుడు యువకుడు విధిలేక త్రాగెను. తరువాత దొంగలుకూడ పాయసముత్రాగి వారిదారిని వారు పోయిరి. యువకుడు మహాత్ముని మాటను మననము చేసికొనుచు "దైవాజ్ఞను ఉల్లంఘించి వర్తించుట ఎవ్వరికిని సాధ్యముకా" దని నిశ్చయించుకొని ఇంటికి వెళ్ళెను.

## దేవుని మోసగించబోయి మోసపోయిన విద్యార్థి కథ

ఒక విద్యార్థి పరీక్ష వ్రాయుటకు వెళ్లే ముందు ఒక దేవాలయమునకు వెళ్లి "ఓ భగవానుడా! నేను పరీక్ష

యందు ఉత్తీర్ణుడ నైనయెడల నీకు ఇరువది రూపాయల విలువ గల ప్రసాదమును సమర్పించుకొనెద"నని మొక్కుకొని పరీక్ష వ్రాయుటకు వెళ్లెను. వ్రాయునప్పుడు ప్రశ్నలకు తగినవిధముగా సమాధానములు హృదయమునుండి వచ్చుచుండెను. అందు వలన ఆ విద్యార్థి తప్పక పాసుకాగలను అనుకొనుచు సంతోషించుచుండెను. అన్ని ప్రశ్నలకును సమాధానములు వ్రాయుట పూర్తియైన తరువాత దేవునికి సమర్పింప దలచిన ఇరువది రూపాయల ఫలాహారముల ఖర్చు వివరములను ఒక కాగితముపై వ్రాసికొని, మరల ఇట్లు ఆలోచనా పరంపరలు చేయనారంభించెను "దేవునికి ఇరువది రూపాయల ఖరీదుగల ఫలాహారములను సమర్పించుట అనవసరము. పది రూపాయల ఫలాహారమే చాలు. పది రూపాయల ఖరీదుగల ఫలాహారము మాత్ర మెందుకు? ఐదు రూపాయల ఖరీదుగల ఫలాహారమే చాలు, ఐదురూపాయల ఫలాహారముమాత్రము దేనికి? తిరిగి మనము తినవలసినదేగాని దేవుడు తినడుగదా! కనుక రెండు రూపాయలు మాత్రము ఖర్చుపెట్టిన చాలు. గీతలో 'పత్రం పుష్పం ఫలంతోయం' అని చెప్పుటవలన ఒక్క పండుకొని దేవునికి సమర్పించుకొనినచాలు" అని కాగితముపై వ్రాసిన వెంటనే గంట మ్రోగినది. సూపర్‌వైజర్ వచ్చి పేపర్ అడుగగానే విద్యార్థి పేపరునిచ్చి ఇంటికి వెళ్లెను. తండ్రి కుమారుని చేతిలోని కాగితములను తీసికొని "ఇది యేమి, సమాధానపత్రమును తీసికొని వచ్చితివేమి? దాని నెందువలన యివ్వలేదు?" అని ప్రశ్న వేయగా విద్యార్థి ఏడ్చుచు "ఈ సంవత్సరం పరీక్ష సున్న"యని చెప్పి జరిగినదంతయు తండ్రికి వివరించి, "ఫలాహార లెక్కల

కాగితమును పరీక్షాధికారికి యిచ్చి పరీక్షకొరకు వ్రాసిన సమాధానపత్రమును ఇంటికి తెచ్చితి ''నని చెప్పెను. అప్పుడు తండ్రి ''ఎవ్వరును దేవుని మోసగించలేరు. దేవుని నీవు మోసగించ దలచితివి. కనుక నీవే మోసపోతివి. అది నీ తప్పేగదా! ఎవరు చేసిన కర్మను వారే అనుభవించవలెను'' అని చెప్పెను.

అప్పటినుండి విద్యార్థి ఆడినమాట తప్పరాదనియు, ఎవరినీ మోసగించరాదనియు, భగవంతుడు సర్వత్ర నిండి యుండి మంచికి మంచి, చెడ్డకు చెడ్డ కలిగించుననియు నిశ్చయించుకొని వర్తించుచుండెను.

## దేవుని నమ్మిన విద్యార్థి

ఒక ఊరిలో ఒక తెలివిగల విద్యార్థి కలడు. అతడు తరగతిలోని వారందరిలో చదువులోను, ఆటలలోను, పాటలలోను శ్రేష్ఠుడు. అతడు తనగదిలో గోడమీద ''కడపట నేను'' అని వ్రాసికొని యున్నాడు. ఒకనాడు ఒక స్నేహితుడు ఆ వాక్యమును చూచి ''ఇదేమయ్యా, నీవు విద్యార్థు లందరిలోను మొదటివాడవుగా నుంటివిగదా 'కడపటనేను' అని వ్రాసికొంటివేమి?'' యని ప్రశ్నించెను. అందుకు ఆతడు సమాధాన మిట్లు చెప్పెను: ''ఓ స్నేహితుడా! ఈ చరాచర సృష్టికర్త భగవంతుడు. కనుక ఆయనయే మొదటివాడు. ఆ భగవంతుని నేను మొదట భజించెదను. రెండవసారి తల్లిదండ్రులను, గురువులను, సోదర సోదరీ మణులను, స్నేహితులను తోటి జీవరాసులను క్షేమముగ నుండునట్లు ధ్యానించెదను. కడపట నా క్షేమమును

చూచుకొను చుందును. ఇదియే చదువులోని సారమని గ్రహించి మరచిపోకుండుటకొరకు గోడపై 'కడపట నేను' అని వ్రాసికొని యుంటిని.'' ఆతని మాటలు స్నేహితుడు విని మిక్కిలి సంతోషించి కనువిప్పు గలిగినవాడై తనజీవితమునకు కూడ చక్కని ధర్మసందేశముగా నున్నదని నిశ్చయించుకొనెను.

పాపము అగ్నివంటిది. అది చేసినవారిని దుఃఖాగ్నిలో పడవేయును. దుఃఖము లన్నియు పాపకర్మల ఫలితములే యగును. మంచి కర్మలు చేయువారు, మంచి గుణములు గలవారు ధన్యు లగుదురు.

ఒకరాజు అగస్త్యుని గౌరవించకపోవుటచేత గజేంద్రు డయ్యెను.

ఒకరాజు హరిదాసునకు నమస్కరించక పోవుటచేత పందియై పుట్టెను. బాల రాముడు ఆ పందిని చంపెను.

ఒక గంధర్వుడు నారదుని చూచి పరిహాసము చేసెను. అందుకు నారదుడు కోపించి సింహమగుదువుగాక యనిశపించగా గంధర్వుడు సింహమయ్యెను. దానిని బాలరాముడు చంపెను.

## కుమారుడు తల్లిని శిక్షించుట

పాఠశాలలో చదువు విద్యార్థి పుస్తకములు, కలములు దొంగిలించుచుండెను. తనయుని చిలిపిపనులకు తల్లి సంతోష మొందుచుండెను.

పెరిగి పెద్దవాడైన తరువాత దొంగతనము పెరిగి పెద్ద దయినది. దానికి ప్రతిఫలము గ్రామన్యాయాధికారి న్యాయస్థానమున వానిని బంధించుట జరిగినది.

విచారణ సమయమున తల్లి వచ్చినది. కుమారుడు తల్లిని దగ్గరకు పిలచి చెవిలో మాట చెప్పు నెపమున చెవి కొరికెను. అందుల కా తల్లి బాధపడి యేడ్చెను. కుమారుడు కూడ నేడ్చుచుండెను. "నీకేమి బాధగలిగి ఏడ్చుచున్నా"వని తల్లి ప్రశ్నింపగా చిన్ననాటి దొంగతనములకు సంతోషించక దండించి, బుద్ధిచెప్పిన యెడల ఈనాడు దొంగతనము చేయుటయు, న్యాయాధికారిచే శిక్షింపబడుటయు లేకుండెడిది గదా!" యని జవాబు చెప్పెను.

ఈకథవలన తల్లిదండ్రులు బిడ్డలకు నీతి ధర్మములను, భక్తివినయవిధేయతలను నేర్పవలెనని తెలియుచున్నదిగదా!

## మానవులలో

(వామన పురాణము)

### పేడివంటివాడు

తగిన సమయములో స్నానం చేయడు. హోమం చేయడు. దానం చేయడు. పితరులకుగాని, దేవతలకుగాని పూజ చేయడు.

### పిల్లివంటివాడు

దంభముకోసం జపమో, తపమో, యజ్ఞమో చేస్తూ పరసుఖం కోసం ప్రయత్నించనివాడు.

### ఎలుకవంటివాడు

కలిగి ఉండి తినడు. పెట్టడు. హోమం చేయడు.

### కుక్కవంటివాడు

పరుల ఆయువుపట్టులను తరుగుతున్నట్లు మాట్లాడుతూ, నిత్యమూ ఇతరుల సుగుణాలను ద్వేషించేవాడు.

## కోడివంటివాడు

సభ్యుడు సభలోనివారిలోపల పక్షపాతం చూపితే అతనిని దేవతలు కోడివంటివాడు అంటారు.

## పతితుడు

ఆపదలేని వేళ స్వధర్మం విడిచి పరధర్మం ఆశ్రయించినవాడు.

## ఛండాలుడు

ఆశాపీడితులకు ఇవ్వనివాడును, ఇచ్చేవాడికి అడ్డువచ్చేవాడును, శరణుజొచ్చిన వాడిని విడిచినవాడును.

మానవుడా! ధర్మముగా నడిచే శక్తి గలిగియుండియు పాపమునే చేయుచున్నావా? వీపున చక్కెర నుంచుకొనియు గడ్డిని తినుచున్నావన్నమాట.

"నీ దేజాతి?" అని భగవంతుడు అడుగడు "నీ వేమి చేసితివి?" అని అడుగును.

## మానవునకు ఉండవలసిన కళలు

1 ఏ ప్రాణికి అపకారము చేయకుండుట మొదటి కళ.

2 ఉపకారములు చేయుచుండుట రెండవ కళ.

3 దేవుని, సద్గురువుల సేవించుచు, ధ్యానించుచుండుట మూడవ కళ.

4 దేనియందును ఆశ లేకుండుట నాలుగవ కళ.

5- మనోసంకల్పములను నిగ్రహించుచుండుట ఐదవ కళ.

ఆ స్థూల, సూక్ష్మ కారణ శరీరములను సాక్షిగా నుండి తెలిసికొనుచున్న తన్ను తా మరువక స్వాత్మసుఖానుభవముతో నుండుట ఆరవ కళ.

సర్వాత్మ భావనతో నుండుట ఏడవ కళ.

# దేవునికి ప్రియు లెవరు? భజనపరులా, పరోపకారులా?

## చక్రధారి – కమలాకర సంవాదము

చక్రధారి : కమలాకరా! నేను దేవాలయమునకు వెళ్లుచున్నాను. నీవు కూడా రమ్ము.

కమలాకర్ : నేను దేవాలయమునకు రాను. నీవే వెళ్లుము.

చక్రధారి : (కొంతసేపటికి ప్రసాదమును తెచ్చి) కమలాకరా! ఇదిగో, దేవుని ప్రసాదము తెచ్చితిని తీసికొనుము.

కమలాకర్ : దేవుని ప్రసాదము నాకు అవసరము లేదు. నీవే తిను.

చక్రధారి : నీవు నాస్తికుడవా? దేవు డనిన నీకు విశ్వాసము లేదా? నీసంగతి ఇదివరకు నాకు తెలియలేదు.

కమలాకర్ : సోదరా! నీవేమన్నా అనుకో. నాస్తికవాదియన్నా నా కభ్యంతరము లేదు. భౌతికవాదియన్నా నా కభ్యంతరము లేదు. దేవు డున్నాడా, లేడా?— అన్న వ్యర్థసమస్యతో నాకు పని లేదు. చేయవలసిన మంచిపనులు చేతినిండుగా చాలా ఉన్నాయి. నీవు అడిగి

నావు కనుక చెప్పెదను వినుము. ఎందువల్లనో చిన్నప్పటి నుంచి మతవిషయాలమీద, గుడులు, పూజలు, ప్రసాదాలు, మొక్కుబడులు, వేషాలు, ప్రార్థనలు, మంత్రాలు, తంత్రాలు—వీటిమీద ఒక రకమైన అయిష్టత ఏర్పడింది. వాటి జోలి నాకవసరము లేదు, అవసరం ఉండబోదు.

చక్రధారి : నీ పేరు కమలాకరంకాదు, నాస్తికాకరం.

కమలాకర్ : నీవు నాకు ఏ పేరు పెట్టినను నాకు బాధ లేదు.

చక్రధారి : ఈవేళ మంచిసినిమా వచ్చింది వెళ్లుదము, వచ్చెదవా?

కమలాకర్ : నాకు సినిమాకు వెళ్లుటకు తీరిక లేదు. కోరిక అసలే లేదు. నేను ఇప్పుడు బెస్తవాళ్ల పల్లెకు వెళ్లి వారిపిల్లలకు పాఠము చెప్పి వచ్చుచున్నాను. రేపటినుండి నీవుకూడ వస్తావా?

చక్రధారి : పరీక్షలు దగ్గరకు వచ్చుచున్నవి గాన వీలుపడదు.

కమలాకర్ : సోదరా! ఈరోజున మా తల్లిగారు నాకు విశేషముగా ఫలాహారము పంపినది. నేను ఈ ఫలాహారమును అనేకరోజులు తినుటకంటె ఒక్కరోజే 150 మందికి పంచిపెట్టి సంతోషించుట మంచిదిగదా. ఏమంటావు?

చక్రధారి : నీ పరోపకారమును, నీ స్వార్థరాహిత్యమును చూచుచుండగా నీకు ఉన్న పరోపకార గుణము నాకు లేదుగదా యని సిగ్గుపడుచున్నాను.

కమలాకర్ "సెలవుదినము లగుటవలన నేను ఊళ్లకు వెళ్లివచ్చెద" నని చెప్పి వెళ్లెను.

చక్రధారి : (నెలరోజులైన తరువాత వచ్చిన కమలాకర్‌ను చూచి) నెలరోజులు నీవెచట నుంటివి? ఏమిచేసితివి?

కమలాకర్ : నేను వరదబాధితుల గ్రామములకు వెళ్లి సేవ చేసితిని. తరువాత స్వగ్రామమునకు వెళ్లి మా తండ్రిగారు చేయుచున్న వ్యవసాయములో పాల్గొని సహాయము చేసితిని. 'మానవసేవయే మాధవసేవ' యని పెద్దలు చెప్పిరిగదా! నా నడక నాకు ఇష్టము. నీ నడక నీకు ఇష్టము.

చక్రధారి : లోకములో మంచివారిని చూచి మంచిని గ్రహించి తన చెడును మార్చుకొనవచ్చును. అట్లే చెడ్డవారిని, అపకీర్తిని పొందినవారిని చూచి భయముచెంద వచ్చును. పాపముజోలికి పోక దూరముగా నుండవచ్చును.

కమలాకర్ : అయితే చక్రీ! నీ మార్గము మంచిదా, నా మార్గము మంచిదా?

చక్రధారి : మొన్న మా ఊరినుండి వచ్చిన పేదవాడు చలిలో పరుండియుండగా నేను వానికి సహాయము చేయలేకపోయితిని. నీవో వెంటనే వాని క్షేమసమాచారములు అడిగి నీ తలగడను, దుప్పటిని ఇచ్చి సేవచేసితివి. నా కంటె నీవే దేవునికి ఇష్టుడవని నిశ్చయించుకొన్నాను. నీవు విశేషముగా దేవుని దృష్టిలో నుందువు. నీకు ఇహపర సుఖములు, కీర్తియు గలవు. నేను దేవాలయములకు, మఠములకు పోయి నమస్కారములు, పూజలు, ప్రార్థనలు

చేయుచున్నప్పటికిన్ని, మానవాది జీవులను దేవుని బిడ్డలనుగా, సోదరజీవులనుగా భావించలేకున్నాను. కనుక నా మార్గముకంటె నీ మార్గమే గొప్పది, మంచిది.

దేవుని నామమును జపించే మనస్సుకంటె పరజీవుల క్షేమమును కోరు మనస్సే గొప్పది.

దేవుని ప్రార్థనలు, భగవద్గీతాదుల పారాయణలు చేయు వాక్కు కంటె, పరులకు జ్ఞానధర్మములను బోధించు వాక్కే మంచిది.

తీర్థయాత్రలు, ప్రదక్షిణ నమస్కారములు, పూజలు చేయు శరీరముల కంటె, మహాత్ములకు, రోగులకు, వృద్ధులకు సేవచేయు శరీరములే మంచివి.

పరోపకారబుద్ధిలేని దైవభక్తి, తపస్సు, తామసికమైనవి. రాక్షసస్వభావముతో గూడిన వగును.

"సర్వజీవ తిరస్కారం కేశవం ప్రతిగచ్ఛతి."

తా. ఏ ప్రాణికి బాధగలిగించినను అది భగవంతునికి చెందును.

మనము చేసినదే మనకు తిరిగి వచ్చును.

శ్లో. పరోపకరణం యేషాం। జాగర్తి హృదయే సతాం
నశ్యంతి విపద స్తేషాం। సంపదస్తు పదే పదే॥

తా. ఎవరి హృదయములో పరోపకారచింతన నిరంతరము నుండునో, అట్టివారికి ఆపదలు నశించి అడుగడుగునకు సంపదలు కలుగుచుండును.

## ఉపాధ్యాయుడు - బాలురు, బాలిక

ఉపాధ్యాయుడు : విద్యార్థి రత్నములారా! రామాయణమునకు, భారతమునకు గల భేదమేమి?

ఒకటవ విద్యార్థి: రామాయణ పుస్తకానికి అట్ట పసుపు రంగు, భారత పుస్తకానికి అట్ట ఆకుపచ్చరంగు.

రెండవ విద్యార్థి : రామాయణ పుస్తకానికి పుటలు నాలుగు వందలు. భారత పుస్తకానికి పుటలు ఐదు వందలు.

మూడవ విద్యార్థి: రామాయణము అచ్చైనది పార్కర్ ప్రెస్సులో, భారతం అచ్చైనది హనుమంత ముద్రణాలయంలో.

నాల్గవ విద్యార్థి: రామాయణంలో సోదరులు నలుగురు, భారతంలో సోదరులు అయిదుగురు.

ఐదవ విద్యార్థి: రామాయణ కర్త వాల్మీకి, భారత కర్త వ్యాసుడు.

ఆరవ విద్యార్థి : శ్రీరామ వనవాసం పదునాలుగేండ్లు, పాండవ వనవాసం పండ్రెండేండ్లు.

ఏడవ విద్యార్థి : రామాయణకథ త్రేతాయుగములో జరిగింది. భారతకథ ద్వాపరయుగములో జరిగింది.

విద్యార్థిని ( చిన్న బాలిక ) : గురునాథా! నన్ను కూడ చెప్పమంటారా?

ఉపాధ్యాయుడు : అమ్మా, తెలివి అందరికి ఉమ్మడి సొమ్మేగదా! నీవునూ చెప్పవచ్చు.

బాలిక : గురువుగారూ! రామాయణానికి, భారతానికి ఒక్క అక్షరమే భేదము.

894.81331
RAM


విద్యార్థులు: (గొల్లున నవ్వి, ఆ పిల్లవైపు చుర చుర చూచుచు) ఓసి గోలా, ఊరకుండు, వాగకు.

శ్రీ రామాయణం—

"తపస్స్వాధ్యాయ నిరతం తపస్వీ వాగ్విదాంవరం"

అని ఆరంభమౌతుంది.

శ్రీ భారతం—

"నారాయణం నమస్కృత్య నరం చైవ నరోత్తమమ్"

అని ఆరంభమౌతుంది. ఇట్లు అన్ని అక్షరాలు భేదముకాగా, ఒక్క అక్షరం మాత్రమే భేదించుచున్నదని ఈ తెలివితక్కువ పిల్ల అంటుందే! (అని నవ్వారు)

ఉపాధ్యాయుడు: అమ్మా, చిన్నదానా! రామాయణానికి, భారతానికి భేదం ఒక్క అక్షరమే అంటున్నావే, దాన్ని వీరందరికీ అర్థమయ్యేటట్లు వివరించమ్మా!

బాలిక: రామాయణానికి మూలం భోజ్యాశ; భారతానికి మూలం రాజ్యాశ. కామోపభోగము లందలి యభిలాషచే రావణుడు సబాంధవంగా తెగటారినాడు. పాండవుల రాజ్యాన్ని అపహరించి దక్కించుకోనెంచి ఏకాదశాక్షౌహిణీసేనాసమంచితుడగు దుర్యోధనుడు తన కులముతోపాటు ప్రమందినాడు. కాబట్టి 'కామతృష్ణను వీడండి' అని రామాయణమును, 'రాజ్యతృష్ణను విడవండి' అని భారతమును మనకు నీతిబోధ చేస్తున్నాయి.

ఈమాట విని ఉపాధ్యాయులును, విద్యార్థులును నిర్భరానంద మొందారు.

*